

## జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు

యాదాద్రి లో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

అత్యంత వైభవంగా స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం

ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 08, మార్చి 2025 16 పేజీలు




# జయహో.. జనయిత్రి

మహిళా చట్టాల అమలుకు పోరాటం

1975 నుండి నిర్వహిస్తున్న మహిళా దినోత్సవం

నేడు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

అనాదిగా మహిళలు తమ సంపూర్ణ శక్తి సామర్థ్యాలను కుటుంబాలకు తద్వారా సమాజానికి అందిస్తున్నారు. వారి సేవలను వెలకట్టలేని పరిస్థితి. సేవలను కొలిచే కొలమానం ఉండదు. మహిళా చట్టాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. దీంతో మహిళలు నష్టపోతున్నారు. చట్టాలు పకడ్బందీగా అమలు

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : నేటి సమాజంలో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్నారు. వివిధ రంగాలలో తమదైన శైలిలో రాణిస్తున్నారు. అంద వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. పురుషులతోపాటు విద్య, వ్యాపార, రాజకీయ, ఉద్యోగ రంగాలలో సమానంగా పోటీ పడుతున్నారు. కొన్ని రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలోనే ఉన్నారు. ఒక రకంగా మహిళా యుగమని చెప్పవచ్చు. మహిళలు అన్నింటిలో ప్రాతినిధ్యం చూపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రభుత్వాలు మహిళల కు వివిధ పథకాలలో ప్రధాన ప్రాతినిధ్యం కల్పిస్తుంది. పొదుపు సంఘాలు వివిధ పథకాలను ఉపయోగించుకుంటూ ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు కుట్టడం, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా మహిళలు ముందు వరుసలో ఉండటం, రాజకీయాల్లో పోటీ చేస్తూ వివిధ పదవులను అధిరోహిస్తూ ఎక్కడ తాము తక్కువగా లేమని నిరూపిస్తున్నారు. ముందు ముందు మరింత నిర్ణయాత్మక శక్తిగా ఎదిగి శాసించే పరిస్థితికి వస్తారనేది జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.



2 లో..

# రెవెన్యూ లీలలపై విజిలెన్స్.. నిఘా!

రెవెన్యూ అధికారుల భూదందాలపై ఆరా

-వరుస కథనాలతో అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

-అక్రమార్కుల మెడకు బిగిస్తున్న ఉచ్చులు

-కూపీ లాగుతున్న కలెక్టర్

భువనగిరి, ప్రభాతవార్త : రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న భూ దందాల అక్రమాలపై ప్రభాతవార్త వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంది. సర్వే నెంబర్‌లో ఉండాల్సిన విస్తీర్ణాన్ని అడ్డగోలుగా పెంచేస్తూ లొసుగులను అడ్డం పెట్టుకుని అమాయకులను అడ్డగోలుగా దోచుకుంటున్న రెవెన్యూ అధికారుల నిర్వాకంపై సమగ్ర వివరాలతో కూపీ లాగుతూ వరుస కథనాలతో ఉతికి ఆరేస్తుంది. చనిపోయిన వ్యక్తుల పేరిట పట్టాల మార్పిడి చేయడమే కాకుండా లక్షల్లో డీలు కుదుర్చుకున్న వ్యవహారం బట్టబయలు కావడంతో రాష్ట్ర విజిలెన్స్ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని మండలాల పరిధిలో గల తహసిల్దార్‌ల పనితీరుపై నిఘా పెట్టింది. గత రెండు రోజుల నుంచి జిల్లా పరిధిలోని తహసిల్దార్ కార్యాలయాల్లో వసూళ్ళ పర్వం ఎలా కొనసాగుతుందో మఫ్టీలో వచ్చి ఆరా తీసే పనిలో నిమగ్నమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది.



2 లో..



2 లో..

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

## కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి, మార్చి 7 ప్రభాతవార్త : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ,సమాజంలో ప్రతి ఒక్కరూ మహిళా సాధికారతకు తోడ్పడాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ ఓ జగన్మోహన్ ప్రసాద్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల పాత్ర చాలా ముఖ్యమైనదని, మహిళలకు పెద్దపీట వేస్తుందని, మహిళలు విద్య, ఉపాధి

# జయహో.. జనయిత్రి

(మొదటి పేజీ తరువాయి..)

జరగడం లేదు. రాజ్యాంగం లోని 14, 15 అధికరణలు పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. సామాజిక రాజకీయ కారణాలతో పలు చట్టాలు అమలు చేయలేక ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాల్సి వస్తుంది. టెక్నాలజీ వినియోగం పెరగడంతో మహిళలు పలు రంగాల్లో రాణిస్తున్నారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టులో వందమందికి పైగా మహిళా శాస్త్రవేత్తలు పనిచేశారు. 2018లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మహిళా శాస్త్రవేత్తల పథకం మంచి ఫలితాలు ఇచ్చింది. 2000 మంది మహిళా శాస్త్రవేత్తలు చేసే పరిశోధనలకు కేంద్ర ప్రభుత్వము నిధులు అందిస్తుంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం 200001 లో జరిగిన పరిశోధనలలో 13 శాతంగా ఉన్న మహిళల వాటా ప్రస్తుతము 30 దాటింది. మహిళల భద్రతకు వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల భద్రత విషయంలో అత్యంత ప్రమాదకర దేశాల జాబితాలో భారతదేశం ఐదవ స్థానంలో నిలిచింది. రాజకీయ రంగాలలో కూడా మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వము మహిళలకు లోక్సభ శాసన సభల్లో పోటీ చేసేందుకు 33 శాతం బిల్లు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. మహిళలు తమ హక్కులన్నీ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సాధించారు. మహిళల భాగస్వామ్యం పెరిగితేనే దేశ రాజకీయాల స్వరూపం మారుతుంది. ఎన్నో అవాంతరాలను అధిగమించి జీవన గమనంలో కొత్త పుంతలు తొక్కింది. 1909 ఫిబ్రవరి 28న యూఎస్ఏ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరీసా మల్కే ఇల్ నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణిచివేత ను ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతను చూసి ముగుతులైన అమెరికన్ సోషలిస్టు నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాలో చెప్పారు. ఈ నేపథ్యంలో 1975, 1977 లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐక్యరాజ్య సమితి నిర్వహించింది. సమస్త సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. మహిళలు హక్కులను కాపాడి వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడింది. మహిళా దినోత్సవం రోజున వివిధ రంగాల్లో విజయం సాధించిన మహిళలను గుర్తించి వారిని గౌరవిస్తారు. సాంఘిక రాజకీయ సాంస్కృతిక కార్యక్రమాల్లో పురుషులు మహిళలు సమానమని చెప్పటమే ఈ దినోత్సవ ఉద్దేశం. మహిళా దినోత్సవం రోజు రంగుల దుస్తులు ధరిస్తారు. ఎక్కువగా ఆకుపచ్చ తెలుపు రంగుల వస్త్రాలను ధరిస్తారు. ఆకుపచ్చ రంగు హామీని ఇస్తుంది. తెలుపు స్వచ్ఛతకు సూచనగా ధరిస్తారు. ఎందరో మహిళలు తమ హక్కుల కోసము చేసిన పోరాటం ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పునాది పడింది.1908 సంవత్సరం అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం తొలిసారి గలమెత్తి పోరాడారు. వారి పోరాటాన్ని గుర్తించిన జర్మన్ మహిళ ఉద్యమ నాయకురాలు క్లారా జట్కిన్ 1910 సంవత్సరంలో మహిళా దినోత్సవం చేయాలని ప్రతిపాదించారు. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. 1975లో మార్చి 8వ తేదీన ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని ప్రతిపాదించింది. నాటినుండి ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మహిళా దినోత్సవం రోజు తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించారు. 2022 మార్చి 8న తెలంగాణ ప్రభుత్వము సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మహిళా దినోత్సవం రోజున మహిళఉపాధ్యాయులను సన్మానిస్తారు. మహిళా ఉద్యోగులను కూడా సన్మానించి దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేస్తారు.. విద్యార్థులకు పలు పోటీలను కూడా నిర్వహిస్తారు. దేశ చరిత్రను పరిశీలిస్తే ఎంతో మంది మహిళలు ప్రధాన మంత్రులుగా, ముఖ్య మంత్రిగా, లోక్సభ స్పీకర్లు, రాష్ట్రపతులు, శాస్త్రవేత్తలుగా పనిచేసిన విషయాలు తెలుస్తాయి. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ముందుకు వెళ్తున్నారు. జీవితంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అగ్రభాగాన నిలుస్తున్నారు. మహిళా శక్తిని తక్కువ అంచనా వేయవద్దని నిరూపిస్తున్నారు. విద్యాసంస్థల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే బాలికలే ముందు వరుసలో ఉంటున్న సంగతి తెలిసిందే. రోజురోజుకు నేటి సమాజంలో మహిళలు ముందు వరుసలో దూసుకెళ్తున్నారు. హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా పోరాటాలు చేస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు

**యాదగిరిగుట్ట మార్చి 7 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల తేది.0103 2025 శనివారము నుండి తేది.11032025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి బ్రహ్మోత్సవములలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము స్వామి వారిని జగన్మోహిని అలంకార శేవలో అలంకరించిన ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మీనరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని జగన్మోహిని అలంకార విశేషాలు భక్తులకు వివరించారు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. జగన్మోహిని అలంకార శేవ ప్రత్యేకత :జగత్ రక్షకుడైన స్వామి వారి లీలల విశేషలు అద్భుతం. స్వామి వారు తన జగన్మోహన లీలా విలాసమును తెలియజేస్తూ లోకోత్తరమైన సౌందర్యాన్ని ఆకర్షణ శక్తిని కలిగిన జగన్మోహిని అలంకారములో భక్తులకు దర్శనభాగ్యము కలిగించారు. స్వామివారు క్షీరసాగర మథనము జరిగే సమయంలో, శ్రీహరి జగన్మోహినిగా అవతరించి రాక్షసులను తన మాయామోహ పరవశంలో పడవేస్తూ, దేవతలకు అమృతమును అందించిన తీరు ఎంతో మనోహరము. జగత్తు అంతా మాయా మోహమని, ఎవరైతే మోహమును త్యజిస్తారో వారికి అమృతత్త్వము అందిస్తున్న స్వామి వారు జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చారు.సాయంకాల కార్యక్రమములు : సాయంకాలము గం. 8 00లకు శ్రీస్వామి వారిని అశ్వ వాహన శేవ లో అలంకరించి అత్యంత వైభవంగా స్వామివారి ఎదుర్కోలు మహోత్సవము నిర్వహించిన ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు . ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అశ్వ వాహన శేవ, ఎదుర్కోలు ఉత్సవము ప్రత్యేకత :స్వామి వారి బ్రహ్మోత్సవములలో భాగంగ ఎదుర్కోలు ఉత్సవంలో స్వామి వారి ఆశీస్సులు పొందడానికి భాగవతోత్తములు, ఆచార్య పురుషులు, నిత్యులు, ముక్తులు శ్రీ స్వామి వారి, అమ్మవారి అనంత కళ్యాణ గుణములను వివరిస్తూ రెండు వైపులా కన్యా నిశ్చయాన్ని నిర్వహించు వేడుకయే ఈ ఎదుర్కోలు ఉత్సవము. అమ్మవారు శ్రీ స్వామి వారిని వెన్నంటి ఉండి, నిత్యానపాయినిగా భగవత్ అనుగ్రహాన్ని ఆయా అవతారములలో భక్తులకు అందించిన తీరు అపూర్వమని, శ్రీ స్వామి వారి కరుణా సముద్రమును, దయార్ద్ర హృదయ మును, భక్త వాత్సల్యమును పేర్కొనుచూ ఈ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు. ఎదుర్కోలు మహోత్సవమునకు స్వామి వారిని అశ్వవాహనారూపునిగా ఊరేగించుచు ఆస్థాన మండపములో వేంచేపు చేసి. ఆశ్వము చపలత్వమునకు ఇంద్రియములకు ప్రతీక. మానవుడు చపల చిత్తమును వదలి, ఇంద్రియ నిగ్రహము కలిగిన నాడే, మోక్షసిద్ధి కలుగునని, తెలియజేస్తూ స్వామి వారు అశ్వవాహనారూఢుడై ఎదుర్కోలు ఉత్సవమునకు వేంచేయుట ఎంతో విశేషమై ఉన్నది అని ప్రధాన అర్చకవర్యులు తెలియజేశారు.ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు :బ్రహ్మోత్సవములలో నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమములలో భాగంగా నిర్వహింపబడిన కార్యక్రమ వివరములు శ్రీరామ భక్త సమాజం, మారుతీ నగర్ వారిచే భజన నిర్వహించారు. శ్రీ లలిత భజన మండలి, రాయగిరి, యాదగిరిగుట్ట వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు శ్రీమాన్ యం. కులశేఖరాచారు , హైద్రాబాద్ వారిచే ప్రహ్లాద భక్తి తత్త్వము అనే ఆంశము పై ఉపన్యాసం నిర్వహించారు హరిక థశ్రీమతి మొగిలిచర్ల నాగమణి , తెనాలి వారిచే రుక్మిణీ కళ్యాణము అనే హరికథా నిర్వహించారు. రమేష్ రాజ్ డ్యాన్స్ అకాడమి, భువనగిరి వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు. శ్రీ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్, సికింద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. కుమారి నిత్యశ్రీ, యాదగిరిగుట్ట వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు. శ్రీ స్వామి వారి సేవ ముందు కోలాట నృత్య బృందం శ్రీ వేంకట అన్నమాచార్య ప్రాజెక్ట్ బృందం, హైద్రాబాద్ వారిచే నిర్వహించారు.సాయంకాల కార్యక్రమము :కూచిపూడి నృత్యం త్రిష్ణ డాన్స్ అకాడమి, హైద్రాబాద్ వారిచే సాయంత్రం గం.430ల నుండి 515ల వరకు నిర్వహించారు.కూచిపూడి నృత్యం ది టెంపుల్ డాన్స్ అకాడమి, వరంగల్వారిచే సాయంత్రం గం.515ల నుండి 6 00ల వరకు నిర్వహించారు గం.600ల నుండి రాత్రి గం.900ల వరకు అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా++శోభారాజ్ , వ్యవస్థాపక అధ్యక్షులు, అన్నమాచార్య భావనావాహిని వారిచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# రెవెన్యూ లీలలపై విజిలెన్స్ నిఘా

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా పరిధిలోని భూధాన్‌పోచంపల్లి, అడ్డగూడూరు, గుండాల, రామన్నపేట, రాజాపేట, యాదగిరిగుట్ట, పోచంపల్లి, చౌటుప్పల్, తదితర మండలాల్లో ఆర్ఎస్ఆర్‌ను సర్వే నెంబర్‌లో ఉండాల్సిన భూమి కంటే అడ్డగోలుగా పెంచి దర్జాగా పట్టా మార్పిడి చేయడంతో భూములకు సంబంధం లేని వ్యక్తులు పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన సంఘటనలు సైతం లేకపోలేదు. గుండాల మండలంలో ఒక రైతు సదరు సర్వే నెంబర్‌లో భూమి లేకపోయినా రెండేకరాల భూమిని పట్టా మార్పిడి చేయించుకుని దర్జాగా బ్యాంకుల్లో తాకట్టుపెట్టి లక్షల రూపాయల రుణం పొందిన సంఘటనలు సైతం లేకపోలేదు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి రావడంతో తమ బండారాన్ని కప్పి పుచ్చుకోవడానికి అందుకు సహకరించిన రెవెన్యూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇదిలాఉండగా ... భూధాన్‌పోచంపల్లి, రామన్నపేట, మోత్కూరు, ఆత్మకూరు (ఎం), రాజాపేట మండలాల్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో రియలేస్టేట్ రియాల్టర్‌లు ఈ ప్రాంతంపై కన్నేశారు. లిటిగేషన్‌లనే కలెక్షన్‌లుగా మార్చుకుంటూ అడ్డగోలుగా అందిన కాడికి దోచుకుంటూ నిత్యం వివాదాలకు తహసిల్దార్ కార్యాలయాలలను కేంద్ర బిందువుగా మారుతున్నాయి. పెరిగిన ఆర్ఎస్ఆర్‌లో వాస్తవంగా భూములను సరి చేసుకోవడానికి అసలైన రైతులు మీ సేవా కేంద్రాల ద్వారా అర్జీలు పెట్టుకుంటే సమస్యలను పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు తమకు అనుకూలంగా మారిన వ్యక్తులను రంగంలోకి దించుతూ బేరాసారాలు కుదుర్చుకుంటూ నిలువునా దోచుకుంటున్నారన్న ఆరోపణలు యాదాద్రి జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలోని రెవెన్యూ శాఖలో వరుసగా వెలుగులోకి వస్తున్న అక్రమాల బాగోతంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు అక్రమాలకు కొమ్ము కాసిన రెవెన్యూ శాఖలో పనిచేసే అధికారులు ఏ స్థాయిలో ఉన్న ఉపేక్షించకుండా సమగ్రమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భువనగిరి ఆర్డీవోకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. దీంతో అసలు బండారం వెలుగులోకి వస్తుండడంతో ఎక్కడ తమ మెడకు ఉచ్చులు బిగుస్తాయోనని భూ దందాలకు తెర లేపిన అక్రమార్కుల అధికారుల గుండెల్లో రైళ్ళు పరిగెడుతున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణతో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి..)

రంగాల్లో ముందు,ఉన్నారని,సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల సమాన హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని, విద్య,ఉపాధి వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఒక మహిళ విజయవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు.సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు.ెంవిన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి మాట్లాడుతూ సమాజం,కుటుంబం నిజమైన అభివృద్ధి చెందాలంటే మహిళల చేతుల్లోనే ఉంటుందని అన్నారు. మహిళలు దేశాన్ని నిర్మించారని, దేశ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్నారు అన్నారు. అమ్మ ఒక రోల్ మోడలని, తల్లిలో ఒక నాయకురాల్ని చూస్తామని తెలిపారు. జేఏసీ చైర్మన్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు శక్తివంతంగా ఆత్మస్థైర్యము తో ముందుకు వెళ్తున్నారని, అన్ని రంగాల్లో మహిళలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, టిజిఓ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, టి జి ఓ జనరల్ సెక్రటరీ కవిత, సెక్రటరీ ఖదీర్, నాన్ గెజిటెడ్ ట్రెజరర్ శ్రీకాంత్, శ్రీనివాస్ , చైతన్య, జిల్లా కోశాధికారి సంపూర్ణ, జిల్లా అధికారులు , అన్ని శాఖల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుకై ఐక్య ఉద్యమాలు చేస్తాం

త్రిపురారం. ప్రభాతవార్త :



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో స్పష్టత లేదని సిపిఎం మండల కార్యదర్శి దైద శీను అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలో ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అమలుతో పాటు, రైతులు, రైతు కూలీలకు, అసంఘటిత రంగ కార్మికులతో పాటు వివిధ వర్గాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. నాయకులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, బిక్షం,వెంకమ్మ, వెంకటయ్య తదితరులు న్నారు.

# పాఠశాల అభివృద్ధి కొరకు దాత విరాలము

వేములపల్లి,మార్చ్ 07 ప్రభాత వార్త



కామేపల్లి గ్రామంలో పాఠశాల అభివృద్ధి కొరకు శ్రీ కొన్ని గోపాల్, వెంకటమ్మ కుమారుడు అయిన శ్రీ కొన్ని సైదులు సి. ఐ. పాఠశాల అభివృద్ధి కొరకు ఒక లక్ష రూపాయలు వె చ్చించి పాఠశాల కు రంగులు మరియు డెస్క్ బెంచీలు,మరియు కుర్చీలు అందజేయడం జరిగింది..శ్రీ కొన్ని సైదులు సి. ఐ.గారి తల్లిదండ్రులు అయినా కొన్ని గోపాల్,వెంకటమ్మ ఈ రోజు్ఖ్ఖు కామేపల్లి యందు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ ల్ఖ్ఖు నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హరిప్రసాద్ గార్ఖ్ఖు నాగరాజు మరియు ఉపాద్యాయులు ,గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించడం జరిగింది..

# ప్రభుత్వ పాఠశాల లో వార్షికోత్సవ సంబరాలు

.మాడుగులపల్లి, మార్చి 07 ప్రభాత వార్త

మండలంలోని చిరుమర్తి (ఎమ్ పి యూపిఎస్ ) మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ లో, పాఠశాల వార్షికోత్సవ సంబరాలను శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు.మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మండల విద్యాధికారిని సి ఎచ్ వెంకటమ్మ ను శాలువాతో సన్మానించిన విద్యార్థులు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లలు చక్కటి విద్యను అభ్యశించి పెద్దయ్యాక, మహిళలు అన్ని రంగాలలో రానించాలని, అది పాఠశాల దశ నుంచే చక్కటి అలవాట్లు, లక్ష్యం, ఎంచుకొని కన్న తల్లి దండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి గుర్తింపు తీసుకురావాలని మాట్లాడారు.



# మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ మేళా

భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త



:భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం పై పట్టణ ప్రజలకు అవగాహన సదస్సు లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాట్లు కలిగిన ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన లే అవుట్ ఫీజును ప్రభుత్వ జీవో నెం.28 ప్రకారం 25 రిబేట్ ఉన్నందున తప్పనిసరిగా అందరూ చెల్లింపు చేసుకొని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఎల్ఆర్ఎస్ పై ఎవరికైన సందేహాలు ఉన్నాయెడల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ వద్ద తమ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో మున్సి పల్ అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా డీసీపీగా అక్షాంశ్ యాదవ్

భువనగిరి, మార్చి 7 ప్రభాతవార్త



రాచకొండ కమీషనరేట్ పరిధిలోని భువనగిరి జోన్ డీసీపీ రాజేశ్ చంద్ర బదిలీ అయ్యారు. శుక్రవారం ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. రాజేశ్ చంద్ర కామారెడ్డి ఎస్పీగా బదిలీ కాగా, హైదరాబాద్ కమిషనర్ పరిధిలోని సెంట్రల్ జోన్ డిసిపిగా బాధ్యతలు నిర్వహిస్తున్న అక్షాంశ్ యాదవు భువనగిరి డీసీపీగా బదిలీ చేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

భువనగిరి రూరల్ మార్చ్ 7 ప్రభాతవార్త



:రోటరీ క్లబ్,ఆర్విఎం హాస్పిటల్ సంయుక్తంగా పట్టణ కేంద్రంలోని వైఎస్ఆర్ గార్డెన్ లో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.అధ్యక్షులు కరిపే నరసింహారావు, ఎంపాల్ల బుచ్చిరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, జనరల్ సర్జన్,, ఈ ఎన్ టి, ఆప్తమాలజిస్ట్, ఈసీజీ, రక్త పరీక్షలు చేసి సుమారు225 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కుచి పట్ల సత్యనారాయణ రెడ్డి, దేవేంద్ర చారి,కోశాధికారి కోక్కల కొండ నిమ్మయ్య పీస్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,శెట్టి బాలయ్య యాదవ్, బండారు శ్రీనివాసరావు, ఆగేశ్వరరావు, తాటిపల్లి రవీందర్, డాక్టర్లు సాయి పల్లవి, సునీత ప్రవళిక,ప్రాణవి, ఆర్ వి ఎం ఆస్పటల్ మేనేజర్ మంచినీళ్ళ లక్ష్మణ్, చిన్న లక్ష్మన్,గడ్డం గ్యాన ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలలు లేనిదే సృష్టి లేదు

భువనగిరి,మార్చి 7 ప్రభాతవార్త:




మహిళలలు లేనిదే సృష్టి లేదని డాక్టర్ సురేష్ కుమార్ మహిళా శక్తిని కొనియాడారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిఐటియు జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజ మనుగడలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని తల్లిగా , చెల్లిగా , ఇల్లాలుగా ఇలా అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ఓర్పు సహనంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో అమ్మ పాత్ర మరవలేనిది కొనియాడారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు తమ హక్కుల కోసం పోరాడిన రోజు మహిళా దినోత్సవం అని మహిళల పై పని భారాన్ని తగ్గించాలని , సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళా హక్కులకోసం పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు పిలుపునిచ్చారు . సిఐటియు జిల్లా కార్యాలయం నుండి ప్రిన్స్ చౌరస్తా వరకు మహిళలలకు పనిభారం తగ్గించాలని , కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య , మాయ కృష్ణ , అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న , సిలివేరు రామకుమారి,గ్రామపంచాయితీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ ,ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష , కోశాధికారి పుష్ప ,నాయకులు జ్యోతి , సైదమ్మ , మంగమ్మ , నాగమణి అంగన్వాడీ ఉద్యోగులు , ఆశాలు, గ్రామ పంచాయితీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా డైరీ ఆవిష్కర

భువనగిరి, మార్చి 7 ప్రభాతవార్త



టిజి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రాంరెడ్డి అధ్యర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అసోసియేషన్ బృందం జిల్లా కలెక్టర్ఎం.హనుమంతరావు ,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని , జిల్లా అడిషనల్ కలెక్టర్ జి. వీరారెడ్డిల ను కలిసి అసోసియేషన్ నూతన డైరీల ను అందజేసినారు. ఈ సందర్బంగా స్థానిక పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా గ్రామ స్థాయిలో 10954 అధికారులను నియమించినా రని, రెవెన్యూ అధికారులు అందరు బాగా పని చేసి రైతుల సమస్యల పట్ల స్పందించి సత్వరమే పరిష్కారం చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రవికుమార్, వెంకట్ రెడ్డి ,సుధాకర్ రావు హరికిషన్ రావు, పల్లవి ,జయలక్ష్మి, సైదా, లోకేందర్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రామారావు, రాంప్రసాద్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అడ్డగూడూరు, మార్చి 07 ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోనీ ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాలెంల మల్లయ్య, నాగులపల్లి బీరప్ప, మందుల మల్లేష్, మందుల అంజయ్య యాదగిరి, అవిలయ్య సోమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# పోరుబాటలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

*భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త :*

జిల్లా వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని, పోచంపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం ఈనెల 28న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటి సమావేశం పత్తి బిక్షపతి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లా ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అన్ని రంగాలలో జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో కీలకమైన బస్వాపూర్ రిజర్వాయర్, గంధంమల్ల రిజర్వాయర్, కాలువల నిర్మాణము ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా ఉన్నదని ఉన్నారు.. మండలంలో ఆయా గ్రామాల్లో లింకు రోడ్లు, కాలువలపై బ్రిడ్జిల నిర్మాణం, ఇండ్ల స్థలాలు, గ్రామాలకు బస్సు, మురికి కాల్వల నిర్మాణం ఇలాంటి సమస్యలతో



సతమతమవుతున్నారని ఈ సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుయాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి మార్చి 28న మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలు ప్రజలు పెద్ద ఎత్తున రాజకీయాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కొట రామచంద్రారెడ్డి , మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, అందల జ్యోతి మండల కమిటీ సభ్యులు నెల్లిగంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

*ఆత్మకూరు(ఎం) మార్చి 07 ప్రభాతవార్త:*

ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా నిత్యం పారిశుద్ధ్య సేవలను అందిస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోనీ ఎంపీడీవో కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గ్రామపంచాయతి కార్మికులకు బకాయి వేతనాలు ఎంపీడబ్ల్యూ కార్మికులకు 3 నెలల వేతనాలు చెల్లించాలేదని, మండలంలోని ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్మికులకు 3 నెలల నుంచి 10 నెలల వరకు జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. ఇప్పటికీ బకాయి వేతనాలును చెల్లించాలని అధికారులను కోరిన పట్టించుకునే



నాథుడే కరువయ్యారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి బకాయి వేతనాలను చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఎంపీడీవో రాములు నాయక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఎన్ స్వామి, అధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య, కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఉపాధ్యక్షులు శ్రీను, పుష్ప, కిష్టయ్య, పద్మారెడ్డి, స్వామి, మహిపాల్, అంజయ్య, సోములు, రామక్క, పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి

*బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:*

ఎయిమ్స్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో ఎంపీ చామల్ కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పేషంట్లతో మాట్లాడారు. ప్రతిరోజు ఇన్ పేషెంట్ ఔట్ పేషంట్ లు ఎంతమంది వస్తున్నారు, ఇలాంటి ట్రీట్మెంట్ చేస్తున్నారు, అవసరమైన పేషంట్లకు ఆపరేషన్ చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు. క్యూలైన్లో నిలిచి ఉన్న పేషెంట్లను పలకరించారు. డాక్టర్లు సమయానికి వస్తున్నారా సౌకర్యాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఎయిమ్స్ లో సిబ్బంది నియామకం తలుగుతుందా, ఏ ప్రతిపాదన జరుగుతోంది ఏ ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు స్థానికులకు ఎంతవరకు ప్రాధాన్యత ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎంపీ చాపల కిరణ్ కుమార్ రెడ్డి



మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. సిబ్బంది నియామకంలో అవక తవకలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని అలాంటివి జరగకుండా పారదర్శకంగా ఉండాలని అన్నారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. భవనాల నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతుందని, గతంలో చెప్పిన వాయిదాలు దాటిపోయాయని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ భాటియా, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ విపిన్ వర్గీస్ పాల్గొన్నారు.

# బెల్ట్ షాప్ మూసివేయించిన గ్రామస్తులు

*బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:*

మండలంలోని గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఇటికాల నవీన్ పిలుపుమేరకు గ్రామస్తులు గ్రామంలో గల బెల్ట్ షాప్ లను మూసివేయించారు. మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఓ యువత మేలుకో అనే నినాదంతో ముందుకు వచ్చిన కాంగ్రెస్ గ్రామ శాఖ ఆరె నరసింహ్మా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు గ్రామంలోని బెల్ట్ షాపులను మూసివేయించారు.. స్థానిక గ్రామపంచాయతీ తోపాటు ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖలకు వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు



# ఘనంగా మాజి హోంమంత్రి మాధవరెడ్డి వర్ధంతి వేడుకలు

*భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త*

:భువనగిరి మాజీ శాసనసభ్యులు, మాజీహోంమంత్రి కీర్తిశేషులు ఎలిమినేటి మాధవరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం భువనగిరి మండలం వనపర్తి గ్రామంలో మాధవ రెడ్డి స్మారక ఘాట్ వద్ద పూలువేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని ఏరియా హాస్పిటల్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మాధవ రెడ్డి భువనగిరి సమితి ప్రెసిడెంట్ నుండి శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి స్థాయికి చేరుకొని ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, పెంట నరసింహ, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షు, కార్యదర్శి, ఏవి కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, పగిడిమర్రి వీరేశం, ఇక్బాల్ చౌదరి, ఇట్టబోయిన గోపాల్, తాడురి భిక్షపతి, సామ రాజేందర్ రెడ్డి, యట కుమార్, వల్లపు విజయ్, దొప్ప వెంకటేశ్, దండబోయిన్ బాలరాజు, మాటూరి ఆంజనేయులు, మోతే మనోహర్, ఇమ్రాన్, కట్కూరి నరేష్, బచ్చు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

*మోత్కూర్, మార్చి7 ప్రభాతవార్త*

:నియోజకవర్గం లో గత పది సంవత్సరాలుగా జరగని అభివృద్ధి ఎమ్మెల్యే మందుల సామెల్ చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు చూసి జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు .మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో రోడ్డు వెడల్పు కార్యక్రమం, సీసీ రోడ్ల , బునాదిగాని కాలువకు నిర్మాణాల కు స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయడంతో పాటు నిరంతరం నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతున్న రన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు గాని, పేదలకు ఒక్క ఇల్లు గాని మంజూరు కాలేదని, నేడు కొత్త రేషన్ కార్డులు పేదలకు ఇండ్లు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనన్నారు. వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అభివృద్ధి విషయంలో పోటీ పడాలని ఆమె సూచించారు. అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

# పదవుల కోసం పార్టీ మారింది కాంగ్రెస్ పార్టీ నాయకులు

*మోత్కూర్ మార్చి 7 ప్రభాతవార్త*



బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి మమ్మల్ని విమర్శించడం ఎంతవరకు సమంజసం అని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లపై తీవ్రంగా ధ్వజమెత్తారు శుక్రవారం మోత్కుల్లో విలేకరులతో మాట్లాడుతూ పొడిచేడు గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ఇచ్చి బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణమైన మీరు పార్టీకి వెన్నుపోటు పొడిచే మీరు మాకు నీతి సూక్తులు చెబుతున్నారని విమర్శించారు పదవుల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రజల కోసం కార్యకర్తల కోసం టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మమ్మల్ని విమర్శించే హక్కు మీకు లేదని మీరా మేము తేల్చుకోవడానికి అంబేద్కర్ చౌరస్తాకు వస్తారని సవాలు ఇస్తారు ఈ సమావేశంలోకొండసోంమళ్లు రైతుబంద్ మాజీఅధ్యక్షులు. మర్రిఅనిల్ జిల్లానాయకులు. గజ్జిమల్లేష్ మున్సిపా లిటీ ప్రధానకాం ్యదర్శి.బ య్యనిపిచ్చయ్య మాజీ సర్పంచ్.పానుగళ్ల విష్ణుమాజీ లీశిగిది.దామోదర్ రెడ్డి నేర్లకంటి మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం

*ఆత్మకూరు(ఎం) మార్చి 7 ప్రభాతవార్త:*

గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాములు నాయక్ ఆధ్వర్యంలో మండలంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలతో మమేకమై ప్రతీ సమస్యను తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రస్తుతం గ్రామాల్లోని తాగునీటి బోర్లను పరిశీలించాలన్నారు. నల్లాల నుంచి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్ల వెంట ఉన్న మొక్కలు ఎండిపోకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఎం.లోకేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం పై పోరాడుదాం

## మహిళలపై హింసను వ్యతిరేకిద్దాం జి. అనసూయ పి ఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7*

అంతర్జాతీయ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) మార్చ్ 1నుంచి 8 వరకు సభలు జరపాలని ఇచ్చిన పిలుపులో భాగంగా నకిరేకల్ పట్టణంలోని సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయం యానాల మల్లారెడ్డి స్మారక భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనసూయ, హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మీ మాట్లాడుతూ...మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా మోసం చేస్తున్నాయో,ముఖ్యంగా మహిళలపట్ల మోడీ బీ జే పీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరిస్తూ చైతన్య పరిచే విధంగా వారం రోజులు అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మార్చ్ 8 2025 మహిళా దినోత్సవాన్ని అనేక సంక్షోభాల సమస్యల మధ్య జరుపుకుంటున్నామని, ఇంటా బయటా తమ శక్తికి మించి శ్రమిస్తున్న మహిళల పట్ల అంతులేని వివక్ష కొనసాగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోనూ, కుటుంబంలోనూ నిరంతరం హింస,అణిచివేత కొనసాగుతున్నదని అన్నారు. 2014 నుండి కేంద్రంలో ఉన్న బీ జే పీ పాలనలో పితృస్వామ్య పద్ధతులకు చట్టబద్ధత ఇవ్వబడిందని దీంతో దళితులు,మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారని చెప్పారు. కులాంతర, మతాంతర వివాహాలలో జంటలపై హింసాత్మక దాడులు,హత్యలు, అమానుషమైన పరువు హత్యలు సర్వసాధారణ మైనవని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయినప్పటికీ మహిళలకు ఇస్తానని చెప్పిన నెలకు ఇరవై అయిదు వందల రూపాయలను,ఇందిరమ్మ ఇండ్లు తదితర హామీలను ఆటకెక్కిచ్చిందని విమర్శించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.డేవిడ్ కుమార్, సామాజిక కార్యకర్త సులోచన మాట్లాడుతూ..క్రూరమైన ఉపా చట్టం పేరుతో రాజ్యాంగ బద్ధ ప్రజాస్వామిక హక్కులను మోడీ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా హరించివేస్తుందని,ఇందులో భాగంగానే కోట్లాది రూపాయల అటవీ సంపదను బడా కార్పోరేట్ సంస్థలు, సామ్రాజ్యవాదులు కొల్లగొట్టుకపోవడానికి ఆదివాసీలను, మావోయిస్టులను దుర్మార్గంగా కాల్చి చంపుతూ ఎన్ కౌంటర్ ల కథలల్లుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో, కేంద్రంలో పాలకులు అనుసరిస్తున్న విధానాలపై మహిళలు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.ఓ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు అంబటి చిరంజీవి, పి.ఓ.డబ్ల్యూ జిల్లా నాయకులు సిలువేరు సునీత, కప్పుల ఉపేంద్ర, మామిడోజు నాగమణి, అంబటి సునీత,పుట్ట కళమ్మ, జయేదా, భద్రమ్మ, చైతన్య, స్వరూప,రజిత,మరియమ్మ ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మహిళలు రాణిస్తేనే సమాజ వికాసం

## మున్సిపల్ చైర్ పర్సన్ చౌ గోని రజిత శ్రీనివాస్

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7*

పితృస్వామ్య వ్యవస్థలో స్త్రీలు పరాధీనులుగా బతికారని, సంఘసంస్కర్తల కృషితో ఓటు హక్కు ఆస్తి హక్కు సాధించుకోగలిగారని,విద్యలో మరింతగా ముందుకెళ్తూ మహిళలు అన్నిరంగాల్లో రాణించినపుడే సమాజానికి నిజమైన అభివృద్ధి వికాసం సిద్ధిస్తుందని నకిరేకల్ పురపాలక సంఘం చైర్ పర్సన్ చౌగాని రజితా శ్రీనివాస్ అన్నారు. ఈ రోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళాసాధికారతా విభాగం ,ఎన్.ఎస్.ఎస్ సంయుక్తంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రజితా శ్రీనివాస్ మాట్లాడారు.మహిళలను ఒక వర్గంగా చూసినప్పుడు అగ్రవర్ణ ధనిక పట్టణమహిళలకూ, అట్టడగు గ్రామీణ నిరు పేద మహిళలకూ ఎంతో వ్యత్యాసం ఉందని, ఈ తారతమ్యాలన్నీ భావ పరిణతి, ఆర్థిక స్వావలంబనతోనే అంతరిస్తాయని విద్యార్థులకు ఆమె గుర్తుచేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించి కళాశాల విద్యార్థులంతా స్థానికంగా ఉన్న చైతన్యపూరిత మహిళల జీవితాలను అధ్యయనం చేయాలన్నారు.కార్యక్రమానికి మహిళా సాధికారతా విభాగం కన్వీనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.హరిత సమన్వయకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,శ్రీనివాసాచారి,శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,శంకర్, నర్సింహాచారి, శ్రీను,శివశంకర్,సతీష్,ఉపేందర్, కార్యాలయ సిబ్బంది వెంకన్న సయ్యద్ సుదర్శన్ కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమంలో స్ఫూరిదాయక మహళల జీవన కథనాల ప్రదర్శనలో ప్రతిభను కనబరిచిన పదకొండు మంది విద్యార్థులకు మున్సిపల్ చైర్ పర్సన్ ద్వారా ప్రధానాచార్యులు నగదు పారితోషికాన్ని అందజేశాచారు,సామాన్య మహిళగా జీవిక గరుపుతున్న స్వీపర్ పార్వతమ్మను కళాశాల తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ రజితా శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు.




# స్థానిక సమస్యలపై ప్రజా పోరు

## సిపిఎం పార్టీ నకిరేకల్ మండలం కమిటీ

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7*

శుక్రవారం రోజు నకరేకల్ మండల జనరల్ బాడీ సమావేశం కామ్రేడ ఒంటె పాక వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆరు గ్యారెంటీల పథకాలు పథకాలు అమలు చేస్తామని వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైనారు పట్టణాలలో గ్రామాలలో అనేకమైన సమస్యలు ఉన్నాయి కమ్యూనిస్టు పార్టీ నాయకులు గ్రామాలలో వార్డులలో పట్టణాలలోఇల్లు ఇల్లు గడపగడప తిరుగుతూ సమస్యలు తెలుసుకుని వాటి పైన ఉద్యమం చేయాలని ఇల్లు లేని వాళ్లకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు డబల్ బెడ్ రూములు రైతులకు గిట్టుబాటు ధర ఇస్తానన్నా రైతుల పండించిన సన్న వరి ధాన్యానికి బోనసు ఇస్తామని ఇంతవరకు ఇవ్వకుండా అట్టి బోనస్ను వెంటనే ఇవ్వాలని రైతులు అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు అనేకమైన స్థానిక సమస్యల పైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మండల కమిటీ సభ్యులు ఎరుకలి అంజయ్య ఒంటెపాక కృష్ణ గురుజస్వరూప అక్కెనపల్లి సైదులు సాకుంట నరసింహ జిల్లా ఉపేందర్ లెగిసెట్టి శ్రీనివాస్ మరి వెంకటయ్య బొడ్డుపల్లి లక్ష్మీ నరసయ్య వెంకట రంగారెడ్డి పాలడుగు పరమేష్ పాలడుగు నరసింహ తదితరులు పాల్గొన్నారు



# వేముల యాదయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసికొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ చైర్మన్ కొండ శ్రీనివాస్ గౌడ్

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7*

నకిరేకల్ పట్టణ మున్సిపాలిటీ 7 వ వార్డ్ లో గత 5 రోజుల క్రితం మరణించిన వేముల యాదయ్య గౌడ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి కీ, శే, కొండ నాగయ్య గౌడ్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ మరియు 7 వార్డ్ కౌన్సిలర్ అయిన కొండ శ్రీను గౌడ్ 5000 రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, భూపతి వెంకట్ నారాయణ గౌడ్, సలోజు శ్రీనివాస్, భూపతి శ్రీనివాస్ గౌడ్, నర్సింహ,. భూపతి వీరయ్య గౌడ్, సైదులు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.






# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ( ఐ బి ఓ) పరీక్షల్లో ఎస్ పి ఆర్ నకిరేకల్ విద్యార్థుల ప్రభంజనం

*నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7*

నకిరేకల్ లో ఎస్పీఆర్ స్కూల్లో ఇటీవల నిర్వహించిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ (ఐ బి ఓ) లో వారు నిర్వహించిన టాలెంట్ టెస్టు పరీక్షలో ఏడవ తరగతి చెందిన డి . చరణ్ సాయి రామ్ పదవ తరగతికి చెందిన జి . ఖ్యాతి జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించారు మరియు తెలంగాణలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుందరి శివరామకృష్ణ సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బి . కన్నయ్య గౌడ్ తెలియజేశారు వీరిని పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి పాఠశాల విజనరీ శ్రీపతి రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు




# మందకృష్ణమాదిగ ను కలసిన నాయకులు

*చిట్యాల, మార్చి 7, ప్రభాతవా*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను స్థానిక నాయకులు కలిశారు. విజయవాడ నుండి హైదరాబాద్ వెళుతూ మార్గ మధ్యలో చిట్యాల సమీపంలో ఆగిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. మందకృష్ణ మాదిగను కలిసిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు మేడి శంకర్ మాదిగ, ఎరసాని గోపాల్ మాదిగ, గట్టు మల్లయ్య మాదిగ, ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, నోముల పురుషోత్తం మాదిగ, మేడి కృష్ణ మాదిగ తదితరులు ఉన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*చిట్యాల, మార్చి 7, ప్రభాతవా*

గ్రీన్ గ్రోవ్ పాఠశాల లో ముందస్తు మహిళా దినత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్ర్యమంలో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల మాతృమూర్తులకు, మహిళా ఉపాధ్యాయులను, పాఠశాల పరిసర ప్రాంతాలలో కూడా పనిచేస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్ పాల్గొన్నారు.



# నేడు సామాజిక తనిఖీ కార్యక్రమం

*చిట్యాల, మార్చి 7, ప్రభాతవా*

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా 15వ విడత సామాజిక తనిఖీ సంబంధించిన ఓపెన్ ఫోరం కార్యక్రమం నేడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి తెలిపారు.

## సమాజసేవ బాధ్యత గా చేయటం అభినందనీయం... రెడ్ క్రాస్ సొసైటీ..

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి07,ప్రభాతవార్త:*



సమాజ సేవ తమ వంతు బాధ్యత గా బావించి అన్నెం శిరీషకొండారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్‌పర్సన్ కె విజయకుమారి అన్నారు.శనివారం హైదరాబాద్ కోఠిలోని సరస్వత పరిషత్ ఆడిటోరియంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళాదినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం మాజీసర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి తన పదవికాలంలో కరోనా సమయంలో 58 రోజులపాటు పేదప్రజలకు నిత్య అన్నదానం, నిత్యావసర సరుకుల పంపిణి తో పాటు తన సొంత ఖర్చులతో రెండు ట్యాంకర్లు కొనుగోలు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం,గ్రామంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు తో పాటు పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణి, పాఠశాలలకు కావలిసిన అవసరాలు, ఉచిత అంబులెన్సు సర్విస్, డెడ్‌బాడీ ఫ్రిజర్‌బాక్స్,కరోనా సమయంలో ఆక్సీజన్ కిట్ లు అందిస్తు ప్రజలకు సేవచేయడం అభినందనీయమన్నారు. సేవే లక్ష్యంగా పనిచేస్తున్న శిరీషా కొండారెడ్డి ని మహిళాదినోత్సవం సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం చీఫ్ గెస్టు ప్రీతి పాండ్యతో కలిసి అన్నెం శిరీషాకొండారెడ్డి ని శాలువా, పూలమాలతో సన్మానించి ధాత్రి రత్న సేవా అవార్డును అందజేసి చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిని నటి కరాటేకళ్యాణి, వైస్‌ప్రసిడెంట్, విజయకుమారి, విజయలక్ష్మి, రాధాకుసుమ,కిరణ్మయి,అనురాధ,సువర్ణరెడ్డి,పలువురు మహిళలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి,7మార్చి,ప్రభాతవార్త:*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.మండల కేంద్రంలోని సబ్ మార్కెట్‌యార్డులో నాఫెడ్,టిజి మార్కుఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా సహకార సంఘం,నాగార్జున డిసిఎంఎస్ లిమిటెడ్ నల్లగొండవారిచే ఏర్పాటు చేసిన కందులు,వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. రైతులు తమ పంటలను దళారులకు అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు



కేంద్రాలలో అమ్మి కందులకు ప్రభుత్వ మద్దతు ధర రూ.7500క్వింటాలుకు,వేరుశనగ క్వింటాలుకు రూ.6783పొందాలని రైతులకు సూచించారు.రైతులు నాణ్యమైన పంటలను తీసుకువచ్చి అధికారులకు సహకరించాలని అన్నారు.సిసిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి మైనోద్దిన్ వినతి మేరకు ఈ కొనుగోలు కేంద్రాలను మల్లేపల్లిలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు నాయిని మాధవరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్,నాగార్జునసాగర్ జిల్లా కోఆపరేటివ్ బిఎం నాగిళ్ల మురళి,మార్కెటింగ్ ఇన్చార్జ్ జెట్టి శివ,శ్రీశైలం,క్వాలిటీ సర్వేయర్ సురేష్,సిఈవో పల్లా తిరుపతిరెడ్డి,ఏవో జానకిరాములు, మార్కెటింగ్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం

### ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి,7మార్చి,ప్రభాతవార్త:*



ఎస్ఎల్‌బిసి,ఎదుల ప్రాజెక్టు ,డిండి ఎత్తిపోతలను పూర్తి చేసి నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కందులు,వేరుశనగ కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత భారతదేశంలో కేవలం ఒక్క తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం దుర్ఘటనకు పూర్తిగా కెసిఆర్ బాధ్యుడని అన్నారు.రైతులకు మార్చి 31లోగా అందరికీ రైతు భరోసా ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వం బోనస్ ప్రకటించటంతో ఒక్కో రైతు రైతు భరోసాకు అదనంగా రూ.20వేలను ఆర్జించారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తే ,ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి,మాజి మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా,కాంగ్రెస్ నాయకులు నాయిని మాధవరెడ్డి,పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ.సిరాజ్‌ఖాన్,కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు ఎంఎ.ఖైసర్‌ఖాన్, మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్,మాజి ఉపసర్పంచ్ గంధం సురేష్,మండల అధ్యక్షుడు ఊట్కురి వేమన్‌రెడ్డి, మార్కెట్ మెంబర్ పెద్దిశెట్టి సుధాకర్, మధునాయక్, పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలకు ఎండుతున్న వరిచేను

### కంట నీరు పెడుతున్న అన్నదాత

*చండూరు,7మార్చి,ప్రభాతవార్త:*



చండూరు మండలంలో గల కస్తాల,పడమటి తాళ్ల ,గుండ్రపల్లి తదితర గ్రామాలలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి.మండుతున్న ఎండలకు ఎండుతున్న వరిచేలకు రైతులు డబ్బులు లెక్కచేయకుండా ట్యాంకర్లద్వారా నీరు తెప్పించుకొని పంట పొలాలు తడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అదేవిదంగా మండలంలోగల గుండ్రపల్లి వివిద గ్రామాలలో ప్రభుత్వ స్కీం బోర్లు అడుగంటిపోయాయి.ఒకపక్క పంట పొలాలకు నీరు అందక,త్రాగు నీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.కస్తాల గ్రామానికి చెందిన రైతు గుండమల్ల శ్రీనివాసులు తనకున్న రెండు ఎకరాలలో వరిచేను సాగు చేయగా,ఎదిగిన పంట నీరులేక ఎండిపోవడంవతో ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించుకొని తమ పంట పొలాలు తడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు ఎండుతున్న పంటలను చూసి దిక్కుతోచక ,చేసేదేమిలేక పంట పొలాలు బీడుగా మారడంతో ,పశువులను మేపే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కస్తాల, మెందువారిగూడెం,చొప్పరివారిగూడెం ,గుండ్రపల్లి, చామలపల్లి, తదితర గ్రామాలలో వరిపంట సేద్యం చేసిన రైతులు సాగునీరులేక తమ పంటలు ఎండిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఎండల తీవ్రత పెరగడంతో భూగర్భజలాలు తగ్గి బోరు బావులు నీరు అందించడంలేదన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

### వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి07,ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు అదికారంలోకి రాగానే పరిష్కరిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పి అవి అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ అన్నారు.శుక్రవారం హుజూర్‌నగర్ ఎంపిపి కార్యాలయం ఎదుట మండలంలోని జీపీ కార్మికులతో కలిసి నిరసన తెలిపి తమ సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో లావణ్య కు మెమోరండం ఇచ్చారు. ఈ సంధర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి14 నెలలు గడుస్తున్న జీపీ కార్మికుల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ 26 వేలు చెల్లించాలని, జీపీ సిబ్బంది పెండింగ్ బిల్లులుతక్షణమే చెల్లించాలని,వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని,జీవోనెం60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం,కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంఇవ్వాలని కోరారు .ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండలఅధ్యక్షుడు షేక్ అసానిమియా,వెంకటరెడ్డి,అలవాల కొండలు,చలికంటి శ్రీను, పారుపల్లి నవీన్,అంజయ్య,షేక్ గౌస్,సత్తయ్య,తురక నాగేశ్వరావు, భూపాల్ గోపులు,సురభి వెంకటేశ్వర్లు,రత్నం తదితరులుపాల్గొన్నారు.



## శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర, కళ్యాణ మహోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సతీమణి

*చండూరు/గట్టుప్పల,7మార్చి,ప్రభాతవార్త:*



మండలంలోని నామాపురం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా కళ్యాణ మహోత్సవం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు,ఒడిబియ్యం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె నూతనంగా నిర్మించిన రథశాలను ప్రారంభించారు.ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశిస్సులతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. మండల, గ్రామ నాయకులు,ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి

*చండూరు రూరల్,6మార్చి,ప్రభాతవార్త:*

మండలంలోగల పుల్లెంల గ్రామానికి చెందిన చాపల శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.



# పదవ తరగతి లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మోటకొండూర్ మార్చి 7 ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి,పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు.ప్రీఫైనల్ పరీక్షలు ఎలా వ్రాస్తున్నారని అడిగి పరీక్ష సమయంలో భయం ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలన్నారు. ప్రధానోపి సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ విద్యార్థులకు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించారు.అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్లు, సిబ్బంది విధులకు సమయపాలన పాటించి పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజూ ఓ.పి కు ఎంత మంది వచ్చారని కలెక్టర్ అడగగా డాక్టర్ 60 మంది వచ్చారని తెలియజేశారు.అక్కడ ఉన్న పేషెంట్లను పలకరిస్తూ వసతులు ఎలా ఉన్నాయని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. వైద్యం సమయానికి అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులను



ఆదేశించారు. హాస్పిటల్ లో సానిటేషన్ డ్రైవ్ నిర్వహించి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు.ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యాన్ని పొందుతూ డబ్బులు వృదా చేసుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారులు డాక్టర్ విజయ్, మోజేస్,ఎం ఈ ఓ రఘురాం రెడ్డి, ఉపాధ్యాయబృందం, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీగా నరసింహ

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా ఎస్పీగా నరసింహ ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శుక్రవారం ఉత ్తర్వులు జారీ చేశారు. ఇక్కడ ఎస్పీగా పని చేస్తున్న సన్ ప్రీత్ సింగ్ వరంగల్ పోలీస్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఎంతగానో కృషి చేశారు.

# రవన్న ౯వ వర్ధంతి సభను జయప్రదం చేయండి

.మోతె మార్చి 7 ప్రభాత వార్త...



ఈనెల 11న ఖమ్మం లోని భక్త రామ దాస్ కళాక్షేత్రంలో జరుగు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ వర్ధంతి సభ ను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు అన్నారు. శుక్రవారం మండలం లోని హుస్సేనాబాదు, మేకలపాటి తండా, గోల్ తండా, రావిపహాడ్ , కూడలి, గ్రామాలలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న గోదావరి లోయ ప్రతిఘటన వీరమరణం పొందారని వారి ఆశయ బాటలో కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు కొమ్ము వెంకన్న, మోత్కూరు వీరాచారి, రవీందర్, వస్త్రం, ఏఐకేఎంఎస్ నాయకులు ఆలకుంట్ల లింగయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడినప్పుడే చరిత్రను మార్చిన వారు అవుతారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు.శుక్రవారం



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురష్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళమణులకు, జిల్లా మహిళా అధికారులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మహిళా దినోత్సవం అంటే ముందుగా గుర్తొచ్చేది అమ్మ అని, అమ్మను స్మరించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మహిళా శక్తి గురించి మాటలు, పాటలు, పద్యాల రూపంలో చెప్పటం చాలా ఎమోషనల్ ఉన్నదని ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ అమ్మను గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ రోజుల్లో మహిళలు అని రంగాలలో ముందు ఉన్నారని వ్యవసాయం, వృత్తి నైపుణ్యం, పారిశ్రామిక , వ్యాపార రంగాలలో, కళలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని ఇలాగే అన్ని రంగాల్లో ముందుండి జిల్లాను అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కలెక్టర్ కోరారు.

సమాజంలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని అలాగే రాజ్యాంగంలో కూడ మహిళలకు ఫండమెంటల్ రూల్స్, మహిళల హక్కులు చట్టాలు రూపొందించి మహిళలకు సముచిత స్థానం కల్పించారు. అలాగే ప్రభుత్వాలు కూడా మహిళలకు డ్వాక్రా రుణాలు, మహిళా శక్తి కాంటీన్స్, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వితంతు పింఛన్లు, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు, ఎస్ హెచ్ జి గ్రూప్ రుణాలు ప్రారంభించిదని కలెక్టర్ అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అత్యాచారాలు , వరకట్న వేధింపుల పై మహిళలకు ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్స్, సఖి కేంద్రాలను ఏర్పాటు చేయనైనదని, ఆడ పిల్లలకు చదువుకొనుటకు మోడల్ స్కూల్స్, కేజీ వి బి స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనైనదని, ఉద్యోగం చేయు మహిళలకు వర్కింగ్ ఉమెన్ హాస్టల్ హాస్టల్స్ ఉన్నాయని ఉద్యోగం చేయు మహిళలకు మెటర్నిటీ సెలవులు కల్పించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. మంచి ఆలోచన వలన మంచి మాటలు, మంచి నడవడిక, మంచి వ్యక్తిత్వం, మంచి గుణం, మంచి చర్యలు ఉంటాయని దీనిని అందరూ అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు.నేటి మహిళా దినోత్సవం థీమ్ "మహిళలకి అలాగే బాలికలందరికి హక్కులు, సమానత్వం, సాధికారిత"ను సాధించుటకు థీమ్ పై ఏర్పాటు చేసిన సిగ్నేచర్ క్యాంపెయిన్ పై జిల్లా కలెక్టర్, అధికారులు సంతకం చేశారు. తదుపరి మహిళా అధికారులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే మహిళలకి నిర్వహించిన ఆటలపోటీలలో గెలిచిన సిబ్బందికి బహుమతులు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి అ ధికా రి శాఖ అధికారి నరసింహారావు, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి కే లత, పి డి మెప్మా అధికారిని వై. రేణుక దేవి, టౌన్ ప్లానింగ్ అధికారిని వి .మాధవి, జిల్లా లీగల్ కౌన్సిల్ అడ్వకేట్ వాణి, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ కే. మాధవి, జిల్లా వైద్యాధికారి కోటాచలం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలను చెల్లించాలి

మోతె, మార్చి 7 , ప్రభాతవార్త.



.గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని పంచాయతీ కార్మికుల జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల రవీచంద్ర,అన్నారు. శుక్రవారం సి ఐ టి యు పిలుపులో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపిడివో ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. కొన్ని గ్రామ పంచాయతీలలో గత 3 నెలల నుండి 7 నెలలుగా కార్మికులకు వేతనాలు రాక, ఇంటిలో పూట గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేధన వ్యక్తం చేశారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్ష్మి నారాయణ,గౌరవ సలహాదారు జలగం తిరుపతయ్య, వీరయ్య, పరుశరాములు ,అయిలయ్య, తదితరులు, పాల్గొన్నారు.

# కేసీఆరే మళ్లీ సీఎం కావాలని రైతులు గట్టిగా కోరుకుంటున్నారు

## -డీసీసీబీ మాజీ చైర్మన్మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

కోతకు వచ్చిన పంటలు నీరు అందక, లో వోల్టేజ్ తో మోటార్లు సరిగా నడవక పూర్తిగా ఎండిపోయిన పంటలను చూస్తుంటే ఏడుపొస్తోందని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని మాసాపేట గ్రామానికి చెందిన యువరైతు ఎమ్మ శ్రీకాంత్ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతును పరామర్శించారు. ఇప్పటి వరకూ ఎంత పెట్టుబడి పెట్టావని రైతును అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దని రాబోయేది కేసీఆర్ పాలనేనని మీకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. శ్రీకాంత్ తన భార్య మెడలో నుంచి బంగారాన్ని కుదరబెట్టి వ్యవసాయం చేస్తే నాలుగు ఎకరాల భూమి పూర్తిగా ఎండిపోయింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందన్న అక్కస్సు తో రేవంత్ రెడ్డి రైతులను అరిగోష పట్టిస్తున్నాడని మండిపడ్డారు. రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోననే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నీళ్లు తీసుకొచ్చామని నా పేరు నీళ్ల ఐలయ్య అని ప్రగల్బాలు పలుకుతున్నాడని మండిపడ్డాడు. నీళ్ల ఐలయ్య కాదని కరువు తెచ్చిన ఐలయ్య అని అన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు. త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని అన్నారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, రైతుల పరుస్థితి బాగాలేదన్నారు. కేసీఆర్ పాలనలో పంటలు ఎండిపోయిన దాఖలాలు లేవన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు సరైన సమయంలో విడుదల చేస్తే ఈ దుస్థితి ఉండేది కాదు. లో ఓల్టేజీ కరెంట్ కారణంగా పంటలకు నీళ్లు పారడం లేదన్నారు.



## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

*.మాడుగులపల్లి, మార్చి 07 ప్రభాత వార్త*



.మండలం లోని చర్ల గూడెం, ( ఎమ్ పిపిఎస్ )మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో, శుక్రవారం నాడు ఘనంగా స్వపరి పాలన దినోత్సవం ను నిర్వహించిన్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దిరాల నిరంజన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులు, జిల్లా విద్యాధికారి గా చందు, మండల విద్యాధికారిని గా లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు గా సాత్విక, ఉపాధ్యాయులు గా సంజయ్,యజ్ఞత్ కుమార్,నందిక, చన్మిష ,వర్షిణి,తమ నైపుణ్యాలను ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మమత పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు షిల్డ్ లతో పాటు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరు భవిష్యత్తులో ఇష్టం తో, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అందుకోని కన్న తల్లి దండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకు వచ్చే విదంగా గొప్ప ప్రయోజకులు, ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ వినతిపత్రం అందచేత

*.మాడుగులపల్లి, మార్చి 07 ప్రభాత వార్త*



మండలంలోని పలుగ్రామ పంచాయతీ లలో పనిచేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది కి, రావలసిన వేతనాలను అందేలా చూడాలని, వారికి ప్రభుత్వం నుంచి రావాల్సిన యూనిఫామ్ లు, గ్లౌజులు, ఇతర అలవెన్సులు అందేలా చూడాలని, లేని పక్షం లో సమ్మెకు వెనకడమని, తెలియ చేస్తూ, (సిఐటీయూ ) జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో, గ్రామ పంచాయతీ వర్కర్స్ మండల అధ్యక్షులు కొండేటి నర్సింహా ఆధ్వర్యంలో స్థానిక, మండల పరిషత్ అధికారి తిరుమల స్వామికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమం లో వివిధ గ్రామాలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*త్రిపురారం.ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. బహుమతి ప్రధానోత్సవం లో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్ మాట్లాడుతూ వ యో లింగ బేధం లేకుండా మహిళలందరూ సామాజికంగా అన్ని రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అగ్ర భాగాన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, సూపర్వైజర్ కమలమ్మ, సిబ్బంది పుట్ట గోపాల్ రెడ్డి, లెల్లెందుల నళిని కాంత్ ,తివిలీ లు ఆశా కార్యకర్తలున్నారు.

## మహిళా సాధికారత లక్ష్యం గాపురోగమించాలి

*వేములపల్లి, మార్చి 07 ప్రభాత వార్త*



మహిళా సాధికారత మహిళలందరూ అన్ని రంగాల్లో పురోగమించాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట మల్లేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో 8వ తేదీ నిర్వహించే మహిళా దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను శాలువులతో సన్మానించి, మొమెంటో ను అందించారు. అనంతరం మాట్లాడుతూ మహిళలు ఆర్థిక, రాజకీయ, సామాజికంగా అన్ని రంగాలలో ముందుకు రాణిస్తూ ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. మహిళలను చిన్నచూపు చూడవద్దని, మహిళలను గౌరవించిన చోట శుభాలు వర్ధిల్లుతాయన్నారు. ఆడపిల్లలను అన్ని రంగాల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. వంటింటి నుండి మొదలు పెడితే అంతరిక్షం వరకు మహిళా శక్తి పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, పంచాయతీ కార్యదర్శి నవీన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మజ్జిగపు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ శేఖర్ ,మాజీ పీఏసీఎస్ చైర్మన్ గోపాల్ రావు, గౌరు శ్రీనివాస్, సైదులు, నాగలక్ష్మి, మట్టమ్మ, సంధ్య, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

*త్రిపురారం. ప్రభాతవార్త:*



మండలంలోని మాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరి పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా ఆకర్షణీయమైన వేషాధారణతో చక్కగా తమ పాత్రల్లో ఒదిగి అద్భుత అభినయంతో ఆయా పాత్రలకు న్యాయం చేశారు. కలెక్టర్ గాడి.సంజయ్, డీఈఓ గా యశ్వంత్, డిప్యూటీ డిఇఓగా గౌతమ్, ఎం ఈ ఓ గాఆర్.లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులుగా ఆర్. శశికాంత్, ప్రధానోపాధ్యాయులుగా జయంత్ లు వ్యవహరించి తమ ప్రతిభతో పలువుకి అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వాసు నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు చక్కని క్రమశిక్షణతో, పట్టుదల కృషితో ఉన్నత లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

*నాగారం మార్చి 07 ప్రభాత వార్త*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉపాధి హామీ పనులను జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచుతూ పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మరియు 100 రోజులు దగ్గరగా ఉన్న కుటుంబాలను గుర్తించి వంద రోజులు పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని సమయపాలన పాటిస్తూ పనులు చేయించగలరని ఆదేశించారు. కూలీలకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు.ఆయన వెంట తాసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో కే మారయ్య, ఏపీవో రవి, ఆర్ ఐ అల్లావుద్దీన్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఈసి ముక్కంటి, టి ఏ సురేష్, రామ్ నరేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగాశ్రీ భవాని విశ్వేశ్వర స్వామి 25వ వార్షికోత్సవం

*తుంగతుర్తి. మార్చి 7. ప్రభాతవార్త*



మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి 25వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నార నీ దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు ఈనెల 7న ఆలయంలో గణపతి పూజ పుణ్యాహవాచనం హోమం రక్షాబంధనం ఈనెల 8న పీఠ పూజ అభిషేకం హోమం ఈనెల 9న పీఠపూజా హోమం లక్ష్మీ గణపతి నవగ్రహ రుద్ర హోమం పూర్ణాహుతి శివపార్వతుల శాంతి కళ్యాణం నిర్వహించబడుతుందని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

*తుంగతుర్తి. మార్చి 7. ప్రభాత వార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల మాతృమూర్తులకు మహిళా ఉపాధ్యాయులకు క్రీడలు సాంస్క ృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులురఘుపతి.ఉపాధ్యాయులు సిహెచ్ కళమ్మ.పి గురువయ్య. ఎం సూర్య ప్రకాష్. సిహెచ్ శ్రీరాములు.సుధాకర్. అంగన్వాడీ టీచర్లు.పద్మ. సరిత. రామ తార. విద్యార్థుల మార్తమూర్తులు. శోభ.శ్రావణి. శారద. అనూష.భవాని.జ్యోతి.తదితరులు పాల్గొన్నారు



## తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలి

*మిర్యాలగూడ. మార్చి 7 ప్రభాతవా ర్త*



రానున్న వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ మీటింగ్ హాలులో జరిగిన అధికారులు సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెద్దదేవులపల్లి ఫిల్టర్ బెడ్ ఏమైనా మరమ్మతులు వెంటనే చేసుకోవాలని నడి వేసవిలో రిపేర్లు వద్దని ఆయన ఆన్నారు. పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన.కోరారు. పారిశుధ్యం దృష్టి సారించాలని సూచించారు. వీధి దీపాలు లేని చోట వేయాలని కోరారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు వసూలు ముమ్మరం చేయాలని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కోరారు. పెద్ద బకాయిదరులు, ఎగవేత దారులపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**- విద్యార్థులకు ముగ్గుల, వ్యాసరచన పోటీలు**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం వేడుకలు కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్, ఐక్యుఏసి, ఎన్‌ఎస్‌ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినిలకు రంగోలి (ముగ్గుల పోటీ), నేటి సమాజంలో మహిళలపాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఎస్.రామారావు మాట్లాడుతూ ఆధునికయుగంలో స్త్రీలు అన్ని రంగాలో్ల రాణిస్తున్నారని కీర్తించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ కన్వీనర్ ఎస్.సునంద మాట్లాడుతూ మహిళ దినోత్సవం యొక్క గొప్పతనాన్ని, చరిత్రను వివరించారు. ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఎస్.ప్రియాంక మాట్లాడుతూ సమాజంలో వివక్షతను మహిళలు ఎలా ఎదుర్కోవచ్చో వివరించారు. తెలుగు




అధ్యాపకురాలు ఎ.స్వాతి మాట్లాడుతూ మహిళలు అణిచివేత నుంచి బయటపడి తమ శక్తిని అభివృద్ధి రూపంలో సమాజానికి తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి బాలరాజు,అధా ్యపకులు డాక్టర్ నగేష్,బి. సిబ్బంది,విద్యార్థు లు పాల్గొన్నారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా గౌడ సంఘం నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హైద్రాబాద్‌లోని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కర్యాలయంలో జరిగిన దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా నాయకులను సమన్వయం చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,ఎండి.నిజాముద్దీన్,ఈదుప్పగంటి సుబ్బారావు,కోతి సంపత్‌రెడ్డి,చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రియానగర్‌లో శ్రీవేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సములు

*మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి దే వాలయంలో ఈనెల 8వ తేది శనివారం ఉదయం నుంచి 10వ తేది సోమవారం రాత్రి వరకు వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జ రిపేందుకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని శుక్రవారం జనరల్ మేనేజర్, ఆలయ కమిటి చైర్మన్ ఆవుల సీతారాంరెడ్డి తెలిపారు. 8వ తేది శనివారం గోపూజ, వి శ్వక్సేన ఆరాధన, స్నపన కలశ హోమములు, పుణ్యాహవచనం, అభిషేకములు, రక్షాబంధనం, అఖండ దీపారాధాన, వాస్తుపూజలు, హవనములు, అంకురారోపణ, అగ్నిప్రతిష్టాపన, మంత్ర పుష్పములు, వివిధ పూజా కార్యక్రమాలు, పల్లకీ సేవలు నిర్వహిస్తామన్నారు. 9వ తేది ఆదివారం విశ్వక్సేన ఆరాధన, కుంభారోపణ, కుంభారాధన, అగ్నిరాధన, నర్సింహ హవనము, సకలదేవతల ఆహ్వానము, పల్లకీ సేవలు, స్వామివారి, అమ్మవారి కళ్యాణ మహోత్సవములు, వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 10వ తేది సోమవారం విశ్వక్సేన ఆరాధన, కుంభాభిషేకం, శ్రీచక్రస్నానం, మహాపూర్ణాహుతి, శ్రీపుష్పయాగం, ద్వాదశ ప్రదక్ష ణలు, డోలోత్సవము, పవళింపుసేవ, పల్లకీ సేవలు, వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులంతా కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో పా ల్గొని స్వామివారి అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

# జాతీయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలి

*నేరేడుచర్ల మార్చి 7 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని రైతులందరూ వ్యతిరేకించాలని ఏ ఐ కేఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు కొప్పోజు సూర్యనారాయణ కోరారు, ఆయన నేరేడుచర్ల మండలం బోడలదిన్న గ్రామంలో శుక్రవారం కత్తి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల మహాసభలో పాల్గొని మాట్లాడుతూ గతంలో వెనకకు తీసుకున్న మూడు నల్ల చట్టాల కన్నా ప్రమాదకరమైన ముసాయిదాను జాతీయ విధాన చట్టాన్ని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ జాతీయ విధానం వల్ల కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి రైతాంగం నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారుకనీస మద్దతు ధరలను చట్టం చేయాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలని డిమాండ్ చేశారు గత నాలుగు సంవత్సరాలుగా రైతులు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని ఉద్యమిస్తుంటే, సమస్యలు పరిష్కరించే బదులు మోడీ ప్రభుత్వం రైతాంగని దొంగ దెబ్బ తీస్తున్నారని ఆరోపించారు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని, యాసంగి పంటకు ఇచ్చే రైతు భరోసాని రైతుల ఖాతాల్లో జమ చేయాలని, సన్నధాన్యానికి ఇచ్చే బోనస్సు 500 రూపాయలను రైతుల అకౌంట్లో జమ కాలేదని తక్షణ మే జమ చేయాలని వారు కోరారు. ఈనెల 15న హుజూర్ నగర్ లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని కోరారుఈ మహాసభలో సూర్యాపేట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, మండల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కాటికోలవెంకన్న, రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పన ర్నా రెడ్డి, యల్లబోయిన వెంకన్న, దామరచర్ల సైదులు, సిరసనగండ్ల శ్రీను పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

# 100 రోజులు పూర్తి చేయించాలి

**- డిప్యూటి సిఈవో, అడిషనల్ డీఆర్‌డివో శిరీష**

*మేళ్లచెరువు మార్చి 7 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ ఉపాధి హామీ కార్యాలయంలో శుక్రవారం డిప్యూటి సిఈవో, అడిషనల్ డీఆర్‌డివో శిరీష ఉపాధి హామీ పనుల రికార్డులను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఈవో మాట్లాడుతూ మండలం లో 80 నుంచి 89 రోజులు ఉపాధి హామీ పని చేసిన కుటుంబాల సంఖ్య 118, 90 నుంచి 99 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన కుటుంబాల సంఖ్య 118, మొత్తం మీద 100 రోజుల పని దినాలకు దగ్గరలో ఉన్న 236 కుటుంబాలను వెంటనే వంద రోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేయించాలని, మార్చి ఆఖరు లోపులో ఈ 236 కుటుంబాలకు ఉపాధి హామీ 100 రోజుల పని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ,ఏపివో కన్నెకంటి శైలజ, ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాత్రికేయునికి పరామర్శ

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాదిగ జర్నలిస్ట్ ఫోరం జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ గత నెల 25న రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసు కుంటున్న విషయం తెలుసుకొని ఎంజెఎఫ్ జాతీయ, రాష్ట్ర నాయకులు శుక్రవారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వర లోనే కోలుకొని తిరిగి జర్నలిజం వృత్తిలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదిగ జర ్నలిస్ట్ ఫోరం జాతీయ ఇంఛార్జ్ తిప్పాల లక్ష్మణ్ మా దిగ,మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కన్వీనర్ సంచు అశోక్ మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్ మాదిగ,నల్లగొండ జిల్లా అధ్య క్షులు జీడిమెట్ల రవీందర్ మాదిగ,నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ మాదిగ,సందీప్ మాదిగ,శ్యామ్ మాదిగ తదితరులున్నారు.


# మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్, జిల్లా గౌడ సంఘం నాయకులు దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. హైద్రాబాద్‌లోని భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి క్యాంప్ కర్యాలయంలో జరిగిన దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకల్లో భాగంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌కు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా నాయకులను సమన్వయం చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్,ఎండి.నిజాముద్దీన్,ఈదుప్పగంటి సుబ్బారావు,కోతి సంపత్‌రెడ్డి,చంద్రశేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్

ఆలేరు మార్చి 7 ప్రభాత వార్త



ఆలేరు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ కలెక్టర్ గంగాధర్ ని శుక్రవారం మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైనటువంటి 18 కోట్ల 80 లక్షల రూపాయలు మంజూరై టెక్నికల్ సాంక్షన్ ,అడ్మినిస్ట్రేషన్ సాంక్షన్ ఆమోదం కూడా పొంది ఉందని అన్నారు. అట్టి పనులు టెండర్ పెట్టే ప్రయత్నంలో ఎన్నికల కోడ్ రావడం వల్ల ఆగిపోయిందని అన్నారు. అట్టి పనులు వెంటనే ప్రారంభించాలని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకురావడం జరిగిందని అన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

తుర్కపల్లి ,మార్చి 7 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై ఒక్కరోజు విధులను నిర్వర్తించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బాలమని మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందని అన్నారు. విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వి ఎల్ నరసింహారావు, పాఠశాల కమిటీ చైర్మన్ కొన్నే మౌనిక, ఉపాధ్యాయులు రేఖా నాయక్, దాత కొన్నేసందీప్, విద్యార్థులు పాల్గొన్నారు

# రాజపేటలో ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎసిపి బృందం

రాజపేట, మార్చి 7 ప్రభాతవా



రాజపేట మండల కేంద్రంలోని గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ బృందం తనిఖీ చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరుగుతున్న సందర్భంలో ఆయన తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ హరిప్రసాద్ బృందం కూడా పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి పూర్తి వివరాలను చీఫ్ సూపరింటెండెంట్ వేణు ప్రసాద్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.. ఏసీపీ వెంట రాజపేట ఎస్సై అనిల్ కుమార్ ఉన్నారు.

# సిపిఎం పోరుబాటను విజయవంతం చేయాలి

ఆలేరు మార్చి 7 ప్రభాతవార్త




ప్రజా సమస్యల సాధన కోసం సిపిఎం పోరుబాటను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేష్ కోరారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో సిపిఎం పట్టణ కమిటీ సమావేశం పట్టణ అధ్యక్షులు వడ్డేమాన్ బాలరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల సాధన కోసంఈ నెల 4 న ప్రారంభమైన సిపిఎం పోరుబాటను జయప్రదం చేయాలని ,పోరుబడ సందర్భంగా ప్రతి వార్డులోని ప్రజలను కలిసి ఇంటింటి సర్వే ద్వారా సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ ,పట్టణ నాయకులు మోరిగాడి రమేష్, సింగిల్ విండో మాజీ చైర్మన్ మోరి గాడి చంద్రశేఖర్ ,ఘనగాని మల్లేశం, రాజేష్, కాసుల నరేష్, వడ్డేమాన్ విప్లవ్, మాదాని నవీన్ తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

రాజపేట, మార్చి 7 ప్రభాతవార్త



రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మండల ప్రత్యేక అధికారిణి శాంతి నిర్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవోనాగవేణి, ఏఈఈలు,ఎంపిఓ ఆవుల కిషన్, కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో గ్రామాలలో తాగునీరు సమస్యలు తలెత్తకుండా గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ,పంచాయతీ కార్యదర్శులు కార్యాచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా స్కీం ల లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. సమావేశం అనంతరం అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని మహిళా ఉద్యోగులందరిని ఎం పి ఓ ఆవుల కిషన్ ,కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు.




# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా నాగరాజు

తుర్కపల్లి ,మార్చ్ 7 ప్రభాత వార్త



సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గా తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన కొండం నాగరాజు నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయినా నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ అధి కార ులన సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు, కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# పి డి ఎస్ బియ్యం పట్టివేత

మోటకొండూర్ మార్చి 7 ప్రభాత వా



మండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెంలో గ్రామంలో పి డి ఎస్ బియ్యం డంపింగ్ చేసి అక్రమంగా రవాణా చేస్తున్న సందర్భంగా విశ్వస నీయ సమాచారం మేరకు ఎ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఇద్దరు కానిస్టేబుల్లు ఆడెపు కిష్టయ్య ఇంట్లో తనిఖీ నిర్వహించగా అనుమానాస్పద రీతిలో బిల్యానాయక్ తాండా, తుర్కపల్లి మండల వాసులుగా గుర్తించినట్లు తెలిపారు మండలంలోని వివిద గ్రామాలలో పి డి ఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి కోళ్ల ఫారాలలో అధిక ధరలకు అమ్ముతున్నట్లు గుర్తించి వారి వద్ద బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ నాగుల ఉపేందర్ తెలిపారు

# నేడు పల్లకీ సేవా మహోత్సవం

రాజాపేట, మార్చి 7 ప్రభాతవా

రాజపేట మండలం రేణిగుంట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీ మహాలక్ష్మి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం వేలాదిమంది భక్తజనుల మధ్య జరిగింది. స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా దేవస్థానం కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో వేద పండితులు వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞాచార్య శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు వైదిక రత్న ప్రవచనా శిరోమణి కళ్యాణ చక్రవర్తి యాగ్నిక విభూషణ్ శ్రీమాన్ మంగళగిరి నవీన్ ఆచార్యులు వేదమంత్రోచనలతో శ్రీ స్వామి వారి కళ్యాణ తంతును అత్యంత వైభవపేతంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణ తంతులో అతి ముఖ్య ఘట్టాలలో కన్యాదానం, జన్డోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, వడి బియ్యం విశేషాలను అర్చక స్వాములు వివరించారు. కళ్యాణ అనంతరం భగవత్ భక్తులందరూ హరే రామ హరే కృష్ణ రామనామ సంకీర్తనతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది అనంతరం భక్తులకు మహాఅన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు గొట్టం రాఘవేందర్ కూర బద్రీనాథ్ ఎల్లారెడ్డి, నాగిరెడ్డి శ్రీనివాసరావు, పలువురు పుణ్య దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ



మహోత్సవానికి రాజాపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి అమ్మ వార్ల అనుగ్రహంకు పాత్రులైనారు సాయంత్రం రఘునాథపురం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ప్రత్యేక మంటపాన్ని ఏర్పాటు చేశారు విద్యుత్ దీపాలు పూలమాలలు పచ్చని తోరణాలతో అలంకరించారు. శనివారం రోజు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు సభ్యులు చెప్పారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

. తిరుమలగిరి మార్చి 7 ప్రభాతవార్త.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మహిళలను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మహిళ ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలకు ఉండే హక్కులను అందరూ గుర్తించాలి అనీ, వారికి ఇచ్చే గౌరవం వారికివ్వాలని , ఈ సమాజంలో మహిళలు గౌరవించబడాలన్నా, వారు వివక్షనుండి విముక్తి పొందాలన్నా చదువొక్కటే మార్గం అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో 6 నుండి 9 వ తరగతులలో చదువులో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థుల తల్లులను పూజించి శాలువాలతో సన్మానించారు. విద్యార్థులచే తల్లులకు పాదపూజ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ తిరుమలగిరి హైస్కూల్లోని మహిళా ఉపాధ్యాయులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ ఎస్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

. తిరుమలగిరి మార్చి 7 ప్రభాతవార్త.



అంతర్జాతీయ మహిళా దినోత్సవంను శుక్రవారం రోజు ఎంపీపీ ఎస్ తిరుమలగిరి నందు ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థుల తల్లులకు వివిధ రకాల ఆటలు నిర్వహించిగెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో 30మంది తల్లులు పాల్గొన్నారు. వారందరికీ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్య క్రమంలో పాల్గొన్న వారు చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలూ విద్యాధికారి ఐ. శాంతయ్య , ప్ర్ధాన ోపాధా ్యయులు కసిరెడ్డి అశోక్ రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయినీ ఉ పాధ్యాయ్ులు శ్రీమతి సిహెచ్ . కవిత , కె సత్యనారాయణ రెడ్డి , ఎన్ వెంకట్రావ ్నర్స య్య , బి. సౌమ్యా బాయి , టి. గిరి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

మద్దిరాల/ మార్చి 7: ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ కుటుంబ భరోసా చెక్కు ను సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కూకుంట్ల లాలు చేతుల మీదుగా శుక్రవారంనాడు మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ రేస్ రవి కిఇటీవల కాలంలో విద్యుత్ షాక్ తలగడంతో అతని చేతులకు గాయాలైనాయి అతని ఆదుకునేందుకు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ భరోసా చెక్కు పదివేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ కుటుంబాలకు అసోసియేషన్ ఎల్లప్పుడూ సహాయాన్ని అందిస్తూ ఉంటుందని అన్నారు. ఫోటోగ్రాఫర్ అంటేనే నిరంతరం ఎంతో శ్రమతో కూడుకున్న విషయమని అలాంటి వ్యక్తి పనిచేయకపోతే కుటుంబం గడిచే పరిస్థితి ఉండదు కాబట్టి ఎంతగానో అసోసియేషన్ ఇచ్చే అమోంట్ ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, మద్దిరాల మండల అధ్యక్షులు రాగిరి మల్లేష్ గౌడ్, భరోసా ఇంచార్జ చిలువేరు వెంకన్న, నగేష్, రామలింగం, కృష్ణ నాయక్, సుధీర్ ,భాస్కర్, సన్నీ,లోకేషపాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

మద్దిరాల/ మార్చి 7: ప్రభాతవార్త:



మండలంలోని పోలుమల్ల గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు రేసు ఉప్పలయ్య కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై చౌళ్ళతండా గ్రామ ఆవాస ప్రాంతమైన రాజు నాయక్ తండ బి.ఆర్.ఎస్ నాయకులు కుమారుడు మల్లేష్ మమత వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు ఎస్ఏ రజాక్, మాజీ వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్ రెడ్డి, కుందూర్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడి శ్రీను రేస్ వెంకన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

తిరుమలగిరి మార్చి 7 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళాఉద్యోగులను తాసిల్దార్ బి హరి ప్రసాద్ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రానించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎస్ కే జాన్ మహమ్మద్ జూనియర్ అసిస్టెంట్ జి అనిత మరియు టి సుభద్ర సర్వేయర్ అలెన్ జోసెఫ్ ఎంపీఎస్ ఓ కిషన్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

తిరుమలగిరి మార్చి 7 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలోని జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సూర్యాపేట జాయింట్ కలెక్టర్ పి.రాంబాబు శుక్రవారం నాడు పరిశీలించారు మండలంలోని తిరుమల జూనియర్ కాలేజ్ మరియు అనంతరం మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పి రాంబాబు పరిశీలించడం జరిగింది. ఆయన వెంట తిరుమలగిరి తాసిల్దార్ బి హరి ప్రసాద్ ప్రిన్సిపాల్ బి.సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాలన దినోత్సవం

నూతనకల్... మార్చి 07 ప్రభాత వార్త.



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా సుపరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు కలెక్టర్ గా తేజస్విని డీఈవోగా సాల్మన్ రాజ్ మండల విద్యాధికారిగా వై కీర్తన పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మానశ్రీవిద్యార్థులు వివిధ పాత్రలో ధరించారు అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ యాదగిరి శ్రీలత రేణుక జయ నాగరాజు సిరి వందన తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



# మహిళలు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో సత్తా చాటాలి

ఆలేరు మార్చి 7 ప్రభాతవార్త



మహిళలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణవేణి లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని, శుక్రవారం ఆలేరు పట్టణం లో స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కెక్ కట్ చేసి మహిళల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, రేవంత్ సర్కార్ హయాంలో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు, ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి దివ్య, కళ్యాణి, జాలపు వనజ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సునీత, జిల్లా ఉపాధ్యక్షురాలు నీరజ. కవిత, లక్ష్మి, పరంజ్యోతి, యాట విజయ, సిద్ధి లక్ష్మి, స్వరూప, మాధవి, నాగ లక్ష్మి, ఝాన్సీ, దీప, రజిత, పాము అనిత, అన్నెపు పద్మ ,స్వాతి, గుండు జ్యోతి, కస్తూరి, చింతకింది రేణుక, జ్యోతి, భానుమతి, పద్మ, ఎల్లమ్మ, కేతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో అంజయ్య స్వామికి సత్కారం

రాజాపేట, మార్చి 7 ప్రభాతవా



రాజపేట మండలం రేణిగుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి శ్రీ సంకల్ప సిద్ధి వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి హాజరయ్యారు. కూర నాగరాజు కటకం శ్రీనివాస్ కటకం వీణ, ఆలయ కమిటీ సభ్యులు కూర బద్రీనాథ్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామిని సత్కరించారు.

# ఎండుతున్న పొలాలకు జీవం

మోతె.. మార్చి 7 ప్రభాతవార్త.

.స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చొరవతో పాలేరు జలాశయం బ్యాక్ వాటర్ ను మోతె మండలంలోని ఏటి పరివాహ ప్రాంతాలకు మళ్లించడంతో ఎండుతున్న పొలాలకు జీవం పోసినట్లయింది. దీంతో ఆయా గ్రామాల రైతులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు. దీనికి సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

*చౌటుప్పల్, మార్చి 7 ప్రభాతవార్త*



పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఐఐసి చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని దండుమల్కాపురం గ్రీన్ ఇండస్ట్రియల్ పార్కులో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు రుణాల మంజూరు పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. పారిశ్రామిక వేత్తలకు బ్యాంకు ద్వారా మంజూరు చేసిన సుమారు రూ. 103 కోట్ల రుణాల చెక్కులను బ్యాంకు రాష్ట్ర అధికారులతో కలిసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా పారిశ్రామికవేత్తలకు, బ్యాంకు మహిళా సిబ్బందికి చైర్మన్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బ్యాంకు అధికారులు, మహిళ ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిని సన్మానించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మహిళలు ప్రస్తుతం అన్ని రంగాలలో రాణిస్తున్నారని, వ్యాపార పరంగా ఆర్థికపరంగా నే కాకుండా అన్ని రకాల వాహనాలతో పాటు విమానాలను సైతం నడిపిస్తున్నారని, అందుకు అందుకు పురుషులు కూడా ప్రోత్సాహం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళ సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. బ్యాంకులో రుణాల కోసం రుణ గ్రహీతలను బ్యాంకుల చుట్టూ తిప్పుకోకుండా ఒకే ప్రొఫార్మాలో రుణాలు ఇచ్చే విధంగా సులభతరం చేయాలన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఉద్యోగుల కోసమే ఎదురు చూడకుండా ప్రభుత్వ ప్రోత్సాహం బ్యాంకుల సహకారంతో పరిశ్రమలను ఏర్పాటు చేసి తాము ఉపాధి పొందడమే కాకుండా మరికొంతమంది స్థానికులకు ఉపాధి కల్పించాలని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కులో ఏర్పాటు చేసే పరిశ్రమలలో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని, అటువంటి వాటికి ఆస్కారం ఇవ్వకుండా స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. పరిశ్రమల ఏర్పాటు వల్ల పారిశ్రామికవేత్తలకే కాకుండా ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరుతుందని, యువ పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున కాలుష్యం లేని పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని నిర్మల జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ కొండవీటి సుధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ కె భాస్కరరావు, వర్మ, తదితర యూనియన్ బ్యాంక్ అధికారులతో పాటు పారిశ్రామికవేత్తలు, ఫెడరేషన్ ప్రతినిధులు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి

*అడ్డగూడూరు, మార్చి 07 ప్రభాతవార్త:*

ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. శుక్రవారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను ఆయన సమీక్షించారు. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, రిసెప్షన్, పెట్రోలింగ్ సిబ్బంది, సీసీటీవీలో పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్, సైకిల్ పెట్రోలింగ్ తో కార్యక్రమంతో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత, డ్రగ్స్ అనర్థాలు, మహిళల భద్రత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి అత్యాధునిక వసతులతో కూడిన భవనమును త్వరలో నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్ఐ డి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## మహిళా సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 7, ప్రభాతవార్త :*



మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం వాటిని పరిష్కరించాలని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చికూరి లీలావతి అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాద్ ఆధ్వర్యంలో చికూరి లీలావతి కి సామాజిక సేవలో భాగంగా కంజుమార్ రైట్స్ సెంట్రల్ చైర్మెన్ ప్రీతి, ఇండియన్ రెడ్ క్రాస్ ఛైర్మెన్ బీమ్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం సన్మానించారు..ఈ సందర్భంగా చీకూరి లీలావతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఆర్గానిక్ పాడ్స్ స్కూల్స్,కాలేజీలలో,రేషన్ పథకం ద్వారా అందించాలని కోరారు.యూటెరస్ క్యాన్సర్ నివారణ వాక్సిన్ ప్రతి అమ్మాయి కీ పాఠశాలలు కళాశాలలో ఉచితంగా ఇవ్వాలన్నారు మహిళల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన భాద్యత ప్రభుత్వాల పై ఉందని, కాళీ ఎమ్మెల్సీ లలో ఒక స్థానం ఉమెన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ కి కేటాయించాలి అనీ ప్రభు త్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీఐ ఉపాధక్షు రాలు సుప్రభ, రాజేశ్వరి, ఇతర మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## మీరాలం మస్జిద్ కమిటీ కార్య వర్గాన్ని వెంటనే నియమించాలి.

*మిర్యాలగూడ. మార్చ్ 7 ప్రభాతవార్త*

వక్ఫ్యా బోర్డు పరిధిలో పనిచేసే మీరాలం మస్జిద్ కమిటీ నూతన కార్యవర్గాన్ని వెంటనే నియమించాలని మస్జి ద్ సరాయే మీరాలం ముసల్లి యాన్ ( నమాజ్ కు వచ్చే వారు) షేక్ అబ్దుల్లా, ఎం ఏ నా హిద్, ఎం ఏ సమీఖా ద్రి, ఖాజా హమిదుద్దీన్, ఎండి అస్లాం లు కోరారు. శుక్రవారం వారు స్థానికంగా మాట్లాడుతూ వక్ఫ్యా బోర్డ్ నిబంధనల మేరకు మూడేళ్లకు ఒకసారి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయవలసి ఉండగా 33 ఏళ్లుగా ఒకే వ్యక్తి మహమూద్ ఆలీ ఏకపక్షంగా తమ పదవీ కాలాన్ని పొడ గించుకుంటూ బోర్డు దారి పట్టిస్తుర న్నారు. ఆయన ఆధిపత్యంలో మస్జి ద్ కు కనీస అవసరాలు కల్పించడం లేదన్నారు. బోర్డు నిబంధన మేరకు పదవీ కాలాన్ని ముగిసిన కార్యవర్గాన్ని రద్దు చేస్తూ నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోవాలన్నారు. ఈ సమావే శంలో మో హిద్, ఎండి ముజీబ్, ఎండి ఆరిఫ్, హంజ ఖాద్రి తదితరులున్నారు

రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడికి గాయాలు

## రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడికి గాయాలు

*వలిగొండ మార్చి 7 ప్రభాతవార్త :*



మండలంలోని నాగారం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వలిగొండ మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గోపగోని సాయిలు గోకారం గ్రామంలో తాటి చెట్లను ఎక్కి కళ్ళు గీసి తిరిగి ఇంటికి వస్తుండగా నాగారం సమీపంలో నల్లగొండ నుండి భువనగిరి వైపు వస్తున్న యాదగిరిగుట్ట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీ కొట్టింది. దీంతో గీత కార్మికుడు సాయిలు బైకు బస్సు ముందు చక్రాలలో చిక్కుకోగా సాయిలు ఎగిరి రోడ్డు పక్కన పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన సాయిలును 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అటు నుండి హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగారం స్టేజి వద్ద ఆపకుండా అతివేగంగా వెళ్లడంతోనే ప్రమాదం జరిగిందని గ్రామస్తులు నాగారం స్టేజి వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ స్టేజి వద్ద చుట్టుపక్కల 10 గ్రామాల ప్రజలు ఇక్కడి నుండే బస్సు ప్రయాణం చేయవలసి వస్తుంది.ఎక్స్ ప్రెస్ బస్సులు నాగారం గ్రామం వద్ద ఆపాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ తన సిబ్బందితో చేరుకొని ధర్నా విరమింపజేసి రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడాలని కోరారు. అయినా గ్రామస్తులు ఆర్టీసీ అధికారులు వచ్చేంతవరకు విరమింప చేసేది లేదని దాదాపు అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి కొద్ది రోజుల్లోనే రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.




## మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

### -మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

*మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త*



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లో జరిగే మహిళా దినోత్సవ వేడుకల సభను విజయవంతం చేయాలనిమిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ యూసుఫ్ కోరారు. స్థానిక మున్సిపల్ భవనంలోని మీటింగ్‌హాల్‌లో శుక్రవారం జరిగిన మెప్మా రిసోర్స్‌పర్సన్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులుఅధికారులు పాల్గొంటారని తెలిపారు. మహిళా సాధికారత పథకాలు ప్రకటించనున్నారని తెలిపారు. పట్టణంలోని స్వయం సహాయక పంఘాల మహిళా నేతలు, అర్పిలందరు తరలిరావాలన్నారు. శనివారం ఉదయం మిర్యాలగూడ ఎన్ఎస్‌పి రాజీవ్‌స్టేడియం మైదానం నుండి రెండు బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా టిఎంసి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రియురాలికి యావజ్జీవ శిక్ష..రూ.500ల జరిమానా

*మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త*

ప్రియుడిని హతమార్చిన కేసులో ప్రియురాలిపై నేరం రుజువు కావడంతో యావజ్జీవ శిక్ష, రూ.500ల జరిమానా విధిస్తూ శుక్రవారంమిర్యాలగూడ జిల్లా సెషన్స్ కోర్టు ఐదవ అదనపు న్యాయమూర్తి జి.వేణు తీర్పు వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్లమండలం తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన రాయికింది సాంబశివరావు దామరచర్ల మండలకేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తూఉండేవాడు. కాగా దామరచర్లకు చెందిన మాచర్ల సరస్వతి అనే మహిళ ఇంట్లో 2018 అగస్టు 27న గాయాలతో మృతి చెంది ఉన్నాడు. ఈ ఘటనపైమృతుని భార్య సంధ్య మాచర్ల సరస్వతితో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని, ఈ నేపథ్యంలో అమె అతన్ని హతమార్చిందని పోలీసులకు ఫిర్యాదుచేయడంతో అప్పటి ఎస్ఐ ఉప్పు నగేష్ మొదట అనుమానస్పద మృతి కింద మొదట కేసు నమోదు చేయగా, అనంతరం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మారావు హత్యగా కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై అప్పటి సిఐ రమేష్‌బాబు పూర్తిస్థాయి విచారణ జరిపి సాక్ష్యదారాలను కోర్టుకు సమర్పించారు. నేరాన్ని రుజువు చేసేందుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటరమణ వాదనలు వినిపించారు. నేరం రుజువు చేసే విషయంలో కోర్టుకానిస్టేబుళ్లు యూనస్, జానకీరాములు కృషి చేయడంతో నేరం నిరూపితం కావడంతో ముద్దాయికి శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించినట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబు తెలిపారు.

## డ్రైనేజీ కాలువ శుభ్రం చేయాలని ఎంసిపిఐ అందోళన

*మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని సుందర్‌నగర్ డ్రైనేజీ కాల్వ శుభ్రం చేయాలని కోరుతూ శుక్రవారం ఎంసిపిఐ అధ్వర్యంలోఅందోళణ చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశీ, కిరణ్, ఇమానియల్‌లు మాట్లాడుతూ ఏండ్ల తరబడి కాలువ పూడికతీయక వ్యర్థాలు పేరకపోయి దుర్వాసన వస్తుందన్నారు. కాలువ అనుకొని తహాశీల్దార్, సబ్ కలెక్టర్ కార్యాలయంతో పాటు బాలికల వసతి గృహం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు సిబ్బందికి పట్టింపు లేదన్నారు.దుర్వాసన దుర్గనందంతో పాటు దోమలు విజరుంభిస్తున్నట్లు వాపోయారు. తక్షణమే జేసిబిలతో కాలువ పూడిక తీసి వ్యర్థాలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సందీప్, చింటూ, చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

## పులగం బండ తండాలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*నేరేడుచర్ల మార్చి 7 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పులగం బండ తండా ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు, కలెక్టర్ గా బానోతుదీక్షిత జిల్లా విద్యాశాఖ అధికారిగా గా బానోతు అలేఖ మండల విద్యాధికారి గా బానోతునాని తహసిల్దార్ గా బాణోతు సుశాంత్ ప్రధానోపాధ్యాయులుగా బానోతు రామ్ చరణ్ లతో పాటు ఉపాధ్యాయులుగా విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు వరప్రసాద్ , ఉషారాణి అంగన్వాడీ టీచర్ సైదమ్మ తదితరులుపాల్గొన్నారు.

## కీత వారి గూడెం, గడ్డిపల్లి గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలి

*గరిడేపల్లి మార్చి 7 ప్రభాతవార్త*




మండలంలోని కీత వారి గూడెం గడ్డిపల్లి గ్రామాలను మండల కేంద్రాలుగా ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండలంలోని గానుగుబండ గ్రామంలో శుక్రవారం జరిగిన సిపిఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని కీతవారిగూడెం, గడ్డిపల్లి గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని వాటిని మండల కేంద్రాలుగా ఏర్పాటు చేస్తే మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు పరిపాలన మరింత అందుబాటులో ఉండాలని లక్ష్యంతో కొత్త మండలాలను రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేస్తున్నారని దీనిలో భాగంగా కీతవారిగూడెం, గడ్డిపల్లి గ్రామాలను మండలాలుగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ రెండు గ్రామాలను మండల కేంద్రాలుగా మార్చేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని నూతన మండలాలుగా ఏర్పాటు చేయడం ద్వారా ఈ రెండు గ్రామాల పరిధిలో ఉన్న అనేక గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే ఈ గ్రామాలను మండల కేంద్రాలుగా చేయాలని ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు పోరాటం చేస్తున్నారని తెలిపారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కీతవారిగూడెం గ్రామాన్ని మండల కేంద్రంగా చేయాలని, దీంతోపాటు పారిశ్రామికంగా విద్యాపరంగా వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందుతున్న గడ్డిపల్లి గ్రామాన్ని కూడా పెన్ పహాడ్ మండలంలోని కొన్ని గ్రామాలను కలిపి మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, అంబటి వెంకటరెడ్డి, తాళ్ల తిరపయ్య, గోధుమల వెంకటేశ్వర్లు, ఈశ్వర చారి, అచ్చయ్య, పోకల ఆంజనేయులు, నరసింహారావు, పీర్ సాహెబ్, నబీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

*గరిడేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త*



పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆరోపించారు. పంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని ఈ ప్రకటనతో కార్మికుల కుటుంబాల్లో ఆనందాలు బిల్లు విరిసాయని తెలిపారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని తెలిపారు.. జీవో నెంబర్ 51 ని రద్దుచేసి కార్మికుల అందరిని పర్మినెంట్ చేయాలని వీరికి కనీస వేతనం 26000 అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో సరోజకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో పిట్ట సైదులు, మరియమ్మ, వెంకటరెడ్డి, దామోదర్, రాజు, చారి, సిద్దయ్య, కత్తి పరశురాం, వెంకటరత్నం, శ్రీను, ముత్తయ్య, ఇసాక్, గంగరాజు, హరికృష్ణ, నర్సిరెడ్డి, వెంకన్న, సైదులు, సీతమ్మ, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## టన్నెల్ ప్రమాద ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి

*గరిడేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త :*




ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో జరిగిన ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సిఐటియు అనుబంధ సంస్థ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కవితకు వినతిపత్రం అందజేశారు. ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. టన్నెల్ లో పనిచేసేందుకు ఉత్తర ప్రదేశ్, పంజాబ్, జార్ఖండ్, జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాలకు చెందిన వలస కార్మికులు ఇక్కడకు వచ్చారని ఆయన తెలిపారు. చనిపోయిన వారిలో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులైనప్పటికీ వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందజేసి ఆదుకోవాలని ఆయన కోరారు. ప్రమాద ఘటన జరిగి పది రోజులు దాటుతున్నప్పటికీ ఇప్పటివరకు చనిపోయిన కార్మికుల ఆచూకీ లభించకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. . ఇకముందు ఎస్ఎల్బీసీ పండ్లు చేపట్టే విషయంలో అంతర్జాతీయ సాంకేతికతను ఉపయోగించి కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకొని మిగిలిన 14 కిలోమీటర్ల సొరంగ మార్గాన్ని పూర్తిచేయాలని ఆయన కోరారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎన్ నరహరి, ఉపాధ్యక్షులు వెంకన్న, పొనుగోడు గ్రామ అధ్యక్షులు ఎస్.కె సైదా, హుస్సేన్, అబ్బిరెడ్డిగూడెం గ్రామ కన్వీనర్ వెంకన్న, నాగరాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన విజయదుర్గా

*నేరేడుచర్ల మార్చి 7 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోనిశ్రీవిజయదుర్గాలయంలో శుక్రవారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని అత్యధిక సం ఖ్యలో దర్శించుకున్నారు, అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు



## కల్మలచెరువు లో ఉచిత కంటి వైద్య శిబిరం

*గరిడేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త*



:మండలంలోని కల్మలచెరువు గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కుక్కునూరి శంకరయ్య జానకమ్మ ల జ్ఞాపకార్థం కల్మల చెరువు గ్రామ అభివృద్ధి కమిటీ సహకారంతో సూర్యాపేట జమ్మిగడ్డలోని లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని 120 మంది బాధితులను పరీక్షించి అవసరమైన కంటి అద్దాలను అందజేశారు. 30 మందిని కంటి ఆపరేషన్ కోసం సూర్యాపేట లైన్స్ క్లబ్ వారి వాహనంలో తీసుకెళ్లారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ వైద్య సిబ్బంది, కల్మల్ చెరువు మాజీ సర్పంచ్ కుక్కునూరు అంజయ్య, మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచులు మంగ్తా నాయక్, సైదిరెడ్డి, గ్రామస్తులు కుక్కునూరు గోవర్ధన్, బచ్చలకూరి నాగ శేఖర్, బచ్చలకూరి శ్రీను, అనంత కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోష్ స్మారక సభను జయప్రదం చేయాలి

*నేరేడుచర్ల, మార్చి 7 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించి ప్రాణాలు అర్పించిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ 3వ స్మరక సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన కార్యదర్శి వాస పల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో స్మరక సభ వాల్ పోస్టర్ ను సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో విడుదల చేసిన సందర్భంగా మాట్లాడుతూ. ఈనెల 9 ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 11 గంటలకు స్మారక ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున చంద్రబోష్ అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్, నాయకులు అంబటి బిక్షం, పివైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, వెంకటేశ్వర్లు, భాస్కర్, వెంకటరామిరెడ్డి, సుమలత, పుల్లమ్మ, క్రిష్ణమ్మ, రంజాన్, సావిత్రమ్మ, లచ్చుమ్మ, తదితరులు పాల్గొన్నారు

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

*నేరేడుచర్ల మార్చి 7 ప్రభాతవార్త*

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు పాఠశాల ఉపాధ్యాయనిలు ఏ అన్నపూర్ణ ఎం మాధవి ఎం నాగమణి ఎస్డి అఫ్రూన్ ఎం భానుమతి సిబ్బంది విజయలక్ష్మి సరస్వతి లను ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు అనంతరం ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ భారతీయసమాజం ఆది నుంచి మహిళలకు సమున్నత గౌరవస్థానం కల్పించిందని కానీ ఆధునిక సమాజంలో స్త్రీకి దక్కాల్సినంత గౌరవం దక్కడం లేదని నేడు సమాజంలో నెలకొన్న కొన్ని వింత పోకడలు సమాజానికి చేటు తలపెడతాయని అటువంటి వాటిపట్ల జాగ్రత్త వహించాలని విద్యార్థులు పెద్దలు గురువులు చూపిన సత్సంప్రదాయాల అవగాహనతో స్వీయక్రమశిక్షణతో అప్రమత్తంగాఉంటూ వివేకంతో కూడిన విద్యను అర్జించాలని పాఠశాలలో బాలికాసాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు జరగాలని బాల బాలికలు ఉత్తమశ్రేణితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరాం శ్రీనివాసరావు లాల్ సాహెబ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# కార్పోరేట్ సెలూన్ ఏర్పాటును నిలిపివేయాలి

*నేరేడుచర్ల, మార్చి 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల పట్టణంలో ఈనెల 10న ప్రారంభించనున్న కార్పొరేట్ సెలూన్ ను నిలిపివేయాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షుడు మొగరాల వాసు డిమాండ్ చేశారు. సెలూన్ ప్రారంభోత్సవాన్ని నిలిపివేయాలని కోరుతూ శుక్రవారం డిప్యూటీ తాసీల్దార్ మోనిక కు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు ఇదే వృత్తిని నమ్ముకోని పట్టణంలో జీవిస్తున్నామని ఇప్పుడు ఈ కార్పోరేట్ సెలూన్ వల్ల మా కుటుంబాలు వీధిన పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయులు, అధికారులు స్పంధించి కార్పోరేట్ సెలూన్ ప్రారంబోత్సవాన్ని నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మొగరాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రాచమళ్ల కృష్ణ, మొతగరాల వీరస్వామి, కోశాధికారి మేడిపల్లి నాగయ్య, ప్రధాన కార్యదర్శి కాపర్తి శ్రీను, కార్యదర్శులు పిల్లుట్ల లక్ష్మణ్, పయ్యావుల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు



# నేత్రపర్వంగా యాదగిరీషుని బ్రహ్మోత్సవాలు

## -జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు
## -అత్యంత వైభవంగా స్వామి వారి ఎదుర్కోలు మహోత్సవం
## -ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు

యాదగిరిగుట్ట మార్చి 7 ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల తేది.01.03.2025 శనివారము నుండి తేది.11032025 మంగళవారము వరకు అత్యంత వైభవముగా నిర్వహించబడుతున్నాయి. బ్రహ్మోత్స వములలో భాగంగా శుక్రవారం ఉదయం స్వామి వారి ఆలయములో నిత్యారాధనల అనంతరము స్వామి వారిని జగన్మోహిని అలంకార శేవలో అలంకరించిన ఆలయ ప్రధానార్చకులు ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేద పండితులు, అర్చక బృందము, పారాయణీకులు మేళ తాళాలు మంగళ వాయిద్యాలు వేద పారాయణ నడుమ వేద పారాయణికులు స్వామి వారి పారాయణాల పటిస్తుండగా స్వామివారి సేవను ఆలయ మాడవీధులలో ఊరేగింపు సేవ నిర్వహించి ఆలయ తూర్పు రాజగోపురం ముందు స్వామి వారిని వేంచేపు చేసి ఆలయ ప్రధాన అర్చకులు నల్లందిగల్ లక్ష్మినరసింహ ఆచార్యులు ఉప ప్రధానార్చకులు అర్చకులు స్వామివారి వైభవాన్ని జగన్మోహిని అలంకార విశేషాలు భక్తులకు వివరించారు. భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామివారిని సేవిస్తూ తరించారు. సాయంకాలము గం.8.00లకు శ్రీస్వామి వారిని అశ్వ వాహన శేవ లో అలంకరించి అత్యంత వైభవంగా స్వామివారి ఎదుర్కోలు మహోత్స వము నిర్వహించిన ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చక బృందం, పారాయణీకులు . ఈ వేడుకలో ఆలయ అధికారులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### -జగన్మోహిని అలంకార శేవ ప్రత్యేకత

జగత్ రక్షకుడైన స్వామి వారి లీలల విశేషలు అద్భుతం. స్వామి వారు తన జగన్మోహన లీలా విలాసమును తెలియజేస్తూ లోకోత్తరమైన సౌందర్యాన్ని ఆకర్షణ శక్తిని కలిగిన జగన్మోహిని అలంకారములో భక్తులకు దర్శనభాగ్యము కలిగించారు. స్వామివారు క్షీరసాగర మథనము జరిగే సమయంలో, శ్రీహరి జగన్మోహినిగా అవతరించి రాక్షసులను తన మాయామోహ పరవశంలో పడవేస్తూ, దేవతలకు అమృతమును అందించిన తీరు ఎంతో మనోహరము. జగత్తు అంతా మాయా మోహమని, ఎవరైతే మోహమును త్యజిస్తారో వారికి అమృతత్త్వము అందిస్తున్న స్వామి వారు జగన్మోహిని అలంకారంలో దర్శనమిచ్చారు.



### -అశ్వ వాహన శేవ, ఎదుర్కోలు ఉత్సవము ప్రత్యేకత

స్వామివారి బ్రహ్మోత్స వములలో భాగంగ ఎదుర్కోలు ఉత్స వంలో స్వామి వారి ఆశీస్సులు పొందడానికి భాగవతోత్తములు, ఆచార్య పురుషులు, నిత్యులు, ముక్తులు శ్రీ స్వామి వారి, అమ్మవారి అనంత కళ్యాణ గుణములను వివరిస్తూ రెండు వైపులా కన్యా నిశ్చయాన్ని నిర్వహించు వేడుకయే ఈ ఎదుర్కోలు ఉత్స వము. అమ్మవారు శ్రీ స్వామి వారిని వెన్నంటి ఉండి, నిత్యానపాయినిగా భగవత్ అనుగ్రహాన్ని ఆయా అవతారములలో భక్తులకు అందించిన తీరు అపూర్వమని, శ్రీ స్వామి వారి కరుణా సముద్రమును, దయార్ద్ర హృదయమును, భక్త వాత్స ల్యమును పేర్కొనుచూ ఈ వేడుక అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎదుర్కోలు మహోత్స వమునకు స్వామి వారిని అశ్వవాహనారూపునిగా ఊరేగించుచు ఆస్థాన మండపములో వేంచేపు చేసి. ఆశ్వము చపలత్వమునకు ఇంద్రియములకు ప్రతీక. మానవుడు చపల చిత్తమును వదలి, ఇంద్రియ నిగ్రహము కలిగిన నాడే, మోక్షసిద్ధి కలుగునని, తెలియజేస్తూ స్వామి వారు అశ్వవాహనారూఢుడై ఎదుర్కోలు ఉత్స వమునకు వేంచేయుట ఎంతో విశేషమై ఉన్నది అని ప్రధాన అర్చకవర్యులు తెలియజేశారు.

### -ధార్మిక, సాహిత్య, సంగీత మహాసభలు

బ్రహ్మోత్స వములలో నిర్వహించు సాంస్క ృతిక కార్యక్రమములలో భాగంగా నిర్వహింపబడిన కార్యక్రమ వివరములు శ్రీరామ భక్త సమాజం, మారుతీ నగర్ వారిచే భజన నిర్వహించారు. శ్రీ లలిత భజన మండలి, రాయగిరి, యాదగిరిగుట్ట వారిచే భజన నిర్వహించారు. ఆలయ ఆస్థానం విద్వాంసులు చే మంగళవాద్యం నిర్వహించారు ఆలయ ఆస్థానం విద్వాంసులు చే వైదిక ప్రార్థన నిర్వహించారు శ్రీమాన్ యం. కులశేఖరాచారు , హైద్రాబాద్ వారిచే ప్రహ్లాద భక్తి తత్త్వము అనే ఆంశము పై ఉపన్యాసం నిర్వహించారు హరిక థశ్రీమతి మొగిలిచర్ల నాగమణి , తెనాలి వారిచే రుక్మిణీ కళ్యాణము అనే హరికథా నిర్వహించారు. రమేష్ రాజ్ డ్యాన్స్ అకాడమి, భువనగిరి వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు. శ్రీ ఎస్.ఎల్.ఎన్.ప్రసాద్, సికింద్రాబాద్ వారిచే భక్తి సంగీతం నిర్వహించారు. కుమారి నిత్యశ్రీ, యాదగిరిగుట్ట వారిచే కూచిపూడి నృత్యం నిర్వహించారు. శ్రీ స్వామి వారి సేవ ముందు కోలాట నృత్య బృందం శ్రీ వేంకట అన్నమాచార్య ప్రాజెక్ట్ బృందం, హైద్రాబాద్ వారిచే నిర్వహించారు.సాయంకాల కార్యక్రమము :కూచిపూడి నృత్యం త్రిష్ణ డాన్స్ అకాడమి, హైద్రాబాద్ వారిచే సాయంత్రం గం.4.30ల నుండి 5.15ల వరకు నిర్వహించారు.కూచిపూడి నృత్యం ది టెంపుల్ డాన్స్ అకాడమి, వరంగల్వారిచే సాయంత్రం గం.5.15ల నుండి 600ల వరకు నిర్వహించారు గం.6ల నుండి రాత్రి గం.9ల వరకు అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా.శోభారాజ్ , వ్యవస్థాపక అధ్యక్షులు, అన్నమాచార్య భావనావాహిని వారిచే భక్తి సంగీత విభావరి నిర్వహించారు.ఈ సేవలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులు వేద పారాయణికుల పారాయణాలు వేదపఠనాల నడుమ స్వామి వారి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ఆనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి , ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ. భాస్కర రావు , డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, రమేష్ బాబు.ఆలయ అధికారులు ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని సేవించుకున్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి సమాజాభివృద్దికి పాటుపడాలి

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు తరగతి గది నుండే మొదలవుతుందని, దాని కోసం విద్యార్థులు కష్టపడి చదివి సమాజాభివృద్దికి తోడ్పడాలని మండల విద్యాధికారిబాలునాయక్ అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఎస్పి ప్రాథమికలో శుక్రవారం ఘనంగా స్వపరిపాలన దినోత్స వాన్ని నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా మారి చక్కగా విద్యాబోధన ేయడాన్ని పలువురు అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాష్యానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఏ బాధ్యతలు అయితే నిర్వహించే అ బాధ్యతలు భవిష్యత్తులో కూడానిర్వహించే విధంగా కృషి చేయాలని, కష్టపడినప్పుడు మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు.ప్రధానోపాధ్యాయురాలుగా సబీనా, డిఈఓగా సల్మా, అర్జేడిగా శ్రీమాన్, ఎంఇఓగా రియాన్, ఎఎంసి చైర్మన్గా భవిజ్ఞ, ఉపాధ్యాయులుగా విద్యార్థులువివిధ హోదాల్లో వ్యవహరించారు. మహిళా దినోత్స వంగా సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, వడ్డగాని జానయ్యగౌడ్, గుత్తికొండ సుదర్శన్రెడ్డి, అదిలక్ష్మి, ఉషారాణి, ఇందిరా, వెంకటలక్ష్మి, యుగేందర్, ఉమామహేశ్వరి,సిబ్బంది భూలక్ష్మి, మదారమ్మ, వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని
## పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, మార్చి 7 ప్రభాతవార్త :

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష నిర్వహణను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ తీరును కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులు భయం ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష వ్రాయలన్నారు. విద్యార్థులు పరీక్షకు ఎంతమంది హాజరయ్యారని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బంది ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో మందులను పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించి పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తున్నందున జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు.కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు

